
ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 12 పేజీలు

తిరుపతి చిత్తూరు






తిరుపతి జిల్లా డక్కిలి మండలం చాపల్లి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని కె.ఇంద్రజ (594) మార్కులతో జిల్లాలో టాపర్

టెన్త్ ర్యాంకర్లకు ట్యాబ్లు పంపిణీ

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన పదో తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ట్యాబ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇలాగే జిల్లాలో మంచి ఫలితాలను తీసుకువచ్చి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించేలా విద్యార్థుల వెన్నంటే ఉండి కృషిచేసిన విద్యాశాఖ, ప్రభుత్వ పాఠశాలలలోని ఉపాధ్యాయులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన కే ఇంద్రజ(594/600) డక్కిలి మండలం, చాపలపల్లి మున్సిపల్ హై స్కూల్, ఎం సేవిత (591/600), జడ్పీ హైస్కూల్, కోటకాడపల్లి ఎర్ర వారి పాలెం మండలం, ఏ.వందన (589/600) జడ్పీ హైస్కూల్, మైనకురు, నాయుడుపేట మండలం,ఏ కేతన్ (589/600) మున్సిపల్ హై స్కూల్ అగ్రహారం విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు.

మే 19 నుంచి సప్లమెంటరీ

మే 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 30 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజులు చెల్లించాలని విద్యార్థులకు ప్రకటించారు.

24 నుంచి రీ వాల్యుయేషన్కు దరఖాస్తులు

పదవ తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకనం పై రీవాల్యుయేషన్ కోసం ఈనెల 24 నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ పేర్కొన్నారు. ఒక్కో సబ్జెక్టుకు 500 రూపాయలు చొప్పున చెల్లించాలన్నారు. జవాబు పత్రాల ఫోటో కాపీ కావాలంటే సబ్జెక్టుకు 1000 రూపాయలు చొప్పున చెల్లించాలని తెలిపారు.

విద్యార్థుల మార్కులు బాగున్నా, టెన్త్‌లోనూ..వెనుకంజే..!

తిరుపతి జిల్లాకు 19వ స్థానం / 79.83 శాతం ఉత్తీర్ణత

చిత్తూరు జిల్లా 24వ స్థానం / 67.06 శాతం ఉత్తీర్ణత


ఒకేసారి టెన్త్ రాసి పాసైన తండ్రీ కూతురు బి.షబ్బీర్ (319 మార్కులు), బి.సమీనా (309 మార్కులు



గూడూరులోశ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

పదో తరగతి పరీక్ష ఫలితాల్లోనూ తిరుపతి జిల్లా ఈసారీ వెనుకంజ లోనే నిలిచింది. 79.83 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 19వ స్థానంలో నిలబడింది. అయితే 2024లో 90.71 శాతంతో రాష్ట్రంలో 10వ స్థానంలో నిలవగా, 2023లో 75.7 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచింది. ఇలా మూడేళ్ల కాలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వరుసగా వెనుకంజ వేస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. అలాగే ఏపీ సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి పరీక్షల్లో 25.63శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవగా, ఓపెన్ ఇంటర్లో 51.32శాతం ఉత్తీర్ణతతో పదవ స్థానంలో నిలవడం గమనార్హం.

పదో తరగతి పరీక్షలకు తిరుపతి జిల్లా నుంచి14,063 మంది బాలురు, 12,616 మంది బాలికలు మొత్తం 26,679 మంది విద్యార్థులు హాజరవగా, వారిలో 10,804 మంది బాలురు, 10494 మంది బాలికలు మొత్తం 21,298 మంది మాత్రమే పాసయ్యారు. బాలురు 76.83 శాతం, బాలికలు 83.18 శాతంతో హవా చాటగా మొత్తంగా 79.83 శాతం ఉత్తీర్ణత సాధించింది.

100 శాతం ఉత్తీర్ణత హులక్కే!

ప్రభుత్వ, జిల్లా

2లో



నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూలు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 51 మంది విద్యార్థులకు గాను 51 మందీ ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు తీసుకొచ్చారు. పసుపులేటి ప్రణతి 600 మార్కులకు గాను 596 మార్కులతో రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ఏజియం ఏ. శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య హర్షం వ్యక్తం చేశారు. వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఒక్కొక్కరు సగటున 525 మార్కులు సాధించారని వారు కొనియాడారు. గుణాత్మక, సృజనాత్మక విద్య వల్లే ఇలాంటి ఫలితాలు పునరావృతమవుతున్నాయని తెలిపారు.

గిరిజన పుత్రిక మూడే సేవితకు 591 మార్కులు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం



కోటకాడపల్లి పంచాయతీకి చెందిన మూడే సేవిత 591 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. గిరిజన జాతి కోసం ముందుండి పోరాడే ఉద్యమ సహచరుడు మూడే దొరస్వామినాయక్ కుమార్తె సేవిత.

భాష్యం విద్యార్థికి స్టేట్ ర్యాంక్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని పానగల్ బ్రాంచ్ భాష్యం స్కూల్ విద్యార్థిని తూకివాకం చాతుర్య రాష్ట్ర ర్యాంకు సాధించింది. 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని చాటింది. విద్యార్థినిని జెడివో లక్ష్మణ్ అభినందించారు.

ఉత్తమ విద్యార్థినికి చిరు సత్కారం

ప్రజాశక్తి- రేణిగుంట



పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల ఫస్ట్ గా నిలిచిన డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్లోని వర్షిణిని, స్కూలు యాజమాన్యాన్ని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు సత్కరించారు. వర్షిణి 595 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల అధినేత విక్రమ్‌శాలి, డైరెక్టర్ అనూష విద్యార్థిని అభినందించారు.

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ...

కొవ్వొత్తులతో ప్రజాసంఘాల నిరసన ర్యాలీలు



ప్రజాశక్తి -తిరుపతి టౌన్, యంత్రాంగం

కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం సాయంత్రం యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం నుండి సుందరయ్య నగర్ కమ్యూనిటీ హాల్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో మృతులకు నివాళి అర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కాశ్మీర్లో పరిస్థితులన్నీ బాగున్నాయని, ఎలాంటి అరాచకాలు లేవని కేంద్ర ప్రభుత్వం ఒకవైపు చెబుతున్నా దానికి విరుద్ధంగా మంగళవారం జరిగిన ఉగ్రదాడివల్ల అమాయకులైన సందర్శకులు 28 మంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఈ దాడిని ఆసరా చేసుకుని మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నం జరుగుతోందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, మత ఉన్మాదాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘా నాయకులు సుబ్రహ్మణ్యం, వేణు, మాధవ్, జయ చంద్ర, సాయిలక్ష్మి, నాగార్జున, నరేంద్ర, బుజ్జి, రెడ్డప్ప, చల్లా వెంకటయ్య మల్లికార్జునరావు, మునిరాజ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రావు భవన్ నుంచి విద్యార్థినులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి నాయకత్వం వహించారు. ఉగ్రవాదుల దాడిని ఎబిఆర్ఎస్ఎం తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర అధ్యక్షులు వైవి రామిరెడ్డి అన్నారు. పర్యాటకులపై దాడిని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి ఓ ప్రకటనలో ఖండించారు.

రామచంద్రాపురం (తిరుపతి రూరల్) : పర్యాటకులపై ఉగ్రదాడులు పరికిపంద చర్యని చంద్రగిరినియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్‌కార్యాలయం వద్ద ఎంపిపి మూలం చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

2లో



'పరువు హత్య' కేసులో...

తండ్రి, అన్న అరెస్టు

2లో



దళిత బాలికపై అత్యాచారం

ఇద్దరిపై పోక్సో కేసు నమోదు

పుస్తకాలే నిజమైన సంపద

ప్రజాశక్తి -గంగవరం

అన్ని సంపదల కన్నా పుస్తక సంపద నిజమైన సంపద అని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు అన్నారు. బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కళామందిరంలో వేసవి సెలవులలో చదువుకోవడానికి వీలుగా కొన్ని రకాల కథల పుస్తకాలు, పద్యాలు పుస్తకాలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ తలదించుకునేలా చేస్తే, పుస్తకం తల ఎత్తుకునేలా చేస్తుందన్నారు. విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తరువాయి

టెన్త్‌లోనూ.. వెనుకంజే..

పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్, మోడల్, కస్తూరిబా, ఎయిడెడ్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న విద్యాశాఖ మాటలన్నీ ఉత్తిత్తిగానే మిగిలాయి. జిల్లాలోని 14 మున్సిపల్ పాఠశాలలకు గాను ఒకే ఒక్క దానిలో 100శాతం ఉత్తీర్ణత సాధించగలిగింది. 239 జిల్లా పరిషత్ పాఠశాలలో కేవలం 7 మాత్రమే సెంట్ పెర్సెంట్ ఉత్తీర్ణత సాధించింది. ఇక ఏపీ మోడల్ స్కూల్లో గతేడాది 96.03 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈసారి 81.43 ఉత్తీర్ణతతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఎయిడెడ్ లోనూ 82.14 శాతం, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో 93.32, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో 86.98 , ట్రైబల్ వెల్ఫేర్ లో 74.77, ప్రభుత్వ పాఠశాలల్లో 52.13, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో 83.42, మున్సిపల్ పాఠశాలలో 64.77, ప్రైవేట్ లో 94.10శాతం, జిల్లా పరిషత్ పాఠశాలలో 66.03 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించి కడపటి స్థానంలో నిలవడం గమనార్హం.

ఒకేసారి పాసైన తండ్రీ కుమార్తె

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన తండ్రి కుమార్తె ఒకేసారి పరీక్షలు రాసి పాస్ అవడం విశేషం. అప్పట్లో ప్రమాదవశాత్తు గాయపడి తండ్రి ప్రత్యేక ప్రతిభావంతుడయ్యాడు. షబ్బీర్ ఏదైనా ఉద్యోగం సాధించాలని కుమార్తెతో పాటు పదో తరగతి పరీక్షలు రాశారు. తండ్రి బి.షబ్బీర్‌కు 319 మార్కులు, కుమార్తె బి.సమీనాకు 309 మార్కులు సాధించారు.

బి.షబ్బీర్ 1995-96 సంవత్సరంలో 10 పరీక్షలు రాసి ఫెయిల్ అయ్యారు. తర్వాత కుటుంబ పరిస్థితుల దృష్ట్యా చదువు మానేయడంతో రోజువారి పని చేస్తూ జీవిస్తూ ఉన్నాడు. బతుకు జీవనంలో ఇబ్బందులు గమనించిన తండ్రి ఎవరు ఏమి చెప్పినా తాను పదవ తరగతి పాస్ కావాలని నిశ్చయించుకున్నాడు. కుమార్తెతో పాటు పరీక్ష రాశాడు. షబ్బీర్ పదో తరగతి పరీక్ష కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గూడూరు టౌన్

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ గూడూరు విద్యార్థులు వరుసగా మరొక్కసారి రాష్ట్రస్థాయి మార్కులతో విజయ కేతనం ఎగురవేశారు. సాయి వైశాలి 598 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా రాష్ట్రస్థాయిలో తతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పుష్పక్ చౌదరి 596 మార్కులు, జోషిత 595 మార్కులు సాధించి డివిజన్ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్, రీజనల్ ఇన్చార్జ్ కోటా శ్రీనివాసులు తెలియజేశారు. అత్యద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసులు, శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం ఎన్ శ్రీకాంత్, నెల్లూరు జోన్ రీజనల్ ఇంచార్జ్ వినయ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్స్ భాషా,నాగరాజు, వెంకటేశ్వర్లు పాఠశాలలో విద్యార్థులను సన్మానించి అభినందించారు.

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ...

చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, నాయకులు హరికృష్ణారెడ్డి, జయకర్ పాల్గొన్నారు.

సత్యవేడులో.. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో పార్టీ జెండాను అవతనం చేసి ఉగ్రవాదుల దాడులను జనసేన నాయకులు రూపేష్‌కుమార్ ఖండించారు. పర్యాటకులను అనుమతించే ముందు భద్రతను పరిగణనలోకి తసీఉకోవాలఇస ఉందన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీకాళహస్తిలో.. జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మూడు రోజుల సంతాపదినాలు పాటిస్తున్నట్లు తెలిపారు. బిఎన్ కండ్రిగలో వైసిపి మండల కన్వీనర్ మణినాయుడు ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

శాంతిపురంలో.. జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు కిషోర్, నవీన్, ధనుష్ పాల్గొన్నారు.

దళిత బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న 16 ఏళ్ల బాలికపై కొంతమంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వచ్చింది. వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉన్న 35 సంవత్సరాల ఓ యువకుడికి పెళ్లయింది. ఓ బిడ్డకు తండ్రి, అయినా అతని దుర అలవాట్లు పోలేదు. సోషల్ మీడియా ద్వారా ఓ బాలికను ప్రేమ పేరుతో వంచించాడు. మైనర్ బాలిక కు స్నేహితురాలైన మరో బాలికకు గాలం వేశాడు. ప్రేమ కొనసాగిస్తున్న బాలికతో ...మరో బాలికను తీసుకురమ్మన్నాడు. ఆ బాలికను ట్రాప్ చేశారు. మత్తు కలిపిన జ్యూస్ తాగించి అతనితో పాటు మరికొందరు కలిసి అత్యాచారం చేసి, మరుసటి రోజు ఆర్టీసీ బస్టాండ్ వద్ద వదిలేశారు.మత్తులో ఉన్న బాలిక రోజంతా బస్టాండ్ లోనే ఉంది. ఓ మహిళ ఆటో డ్రైవర్ ఆ బాలికను చేరదీసి ఇంటికి తీసుకెళ్ళింది. పూర్తిగా స్పహలోకి వచ్చిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళింది. బాలిక కనపడలేదని అదే రోజు బాలిక అన్న వెస్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఉండడంతో తమ చెల్లెలు ఇంటికి వచ్చిందని పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలికను విచారించిన తల్లిదండ్రులకు, పోలీసులకు విస్తు పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. బాలిక ఫోన్ లో ఉన్న ఇంస్టాగ్రామ్ ఫోటోల ద్వారా నిందితులను గుర్తించి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. మైనర్ బాలికను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం. తగిన ఆధారాల కోసం పోలీసులు బాలికకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.



ఎస్వీ జూపార్కులో ' అనంత ' పెద్దపులి మృతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాలలో రెండు సంవత్సరాల నాలుగు నెలల వయసున్న అనంత అనే రాయల్ బెంగాల్ ఆడ పెద్దపులి కిడ్నీ సంబంధిత నెఫ్రిటిస్ వ్యాధితో మరణించినట్లు జూ క్యూరేటర్ సెల్వం ప్రకటించారు. అనంత 2023, మార్చి 10న ఆత్మకూరు ప్రాజెక్టు టైగర్ డివిజన్ నుండి తీసుకొచ్చారని, అప్పటినుండి ఈ ఆడ పెద్దపులిని సంరక్షిస్తున్నామన్నారు. జూ హెల్త్ అడ్వైజరీ కమిటీ నిరంతరం అనంత ఆరోగ్యాన్ని పరీక్షిస్తున్నామన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో అనంతకు అనోరెక్సియా, నీరసం సమస్యతో బాధపడుతుండేది అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి 21 వరకు జూ హెల్త్ అడ్వైజరీ కమిటీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ అనంత ఆరోగ్యాన్ని పరీక్షించి పలు సూచనలు చేశారన్నారు. 21న ఈ ఆడ పెద్దపులికి అల్ట్రా సౌండ్, ఎక్సరే తీయగా మూత్రపిండాలు, కాలేయం దెబ్బతిన్నట్టుగా నిర్ధారణ అయిందన్నారు. వైద్యం కొనసాగుతున్నప్పటికీ అనంత కోలుకోలేక మంగళవారం రాత్రి మరణించిందన్నారు. ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీలో పాథాలజీ విభాగం ప్రొఫెసర్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి, ఆ గదిలోనే ఖననం చేశారు.

'పరువు హత్య' కేసులో...

తండ్రి, అన్న అరెస్టు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

చిత్తూరు పట్టణం బాలాజీనగర్‌లో నివాసం ఉండే షౌకత్ అలీ కుమార్తె యాస్మిన్ మతాంతర ప్రేమ వివాహం చేసుకుందన్న అక్కసుతో, పరువు హత్యకు పాల్పడిన తండ్రి, అన్నలను చిత్తూరు రెండో పట్టణ పోలీసులు బుధవారం అరెస్టు చూపారు. రెండవ పట్టణ సిఐ నెట్టికంటయ్యచెప్పిన వివరాల మేరకు.. షౌకత్‌అలీ కుమార్తె యాస్మిన్ మతాంతర ప్రేమ వివాహం చేసుకుంది. ఈ వివాహం ఇష్టం లేని తండ్రి పక్కా ప్రణాళికతో తన భార్య అక్క కొడుకు మమ్మద్ బాషా అలియాస్ లాలు, అబ్దుల్ కలాంతో కలిసి వ్యూహం రచించారు. యాస్మిన్‌తో మాట్లాడాలని చెప్పి ఈనెల 13న చిత్తూరుకు రప్పించి నగరంలోని పిసిఆర్ కాలేజీ వద్ద అద్దెకు తీసుకున్న స్కార్పియో వాహనంలో ఆమెను ఎక్కించుకుని ఇంటికి తీసుకెళతామని నమ్మించి మాపాక్షి క్రాస్ వద్ద బాలాజీ హేచరీస్ సమీపంలోని బీడు పొలాల్లో వాహనాన్ని ఆపి ఆమెను పథకం ప్రకారం ముందుగానే తెచ్చుకున్న నూలు తాడును ఆమె గొంతుకు బిగించి హతమార్చారు. అనంతరం యాసిన్ మృతదేహాన్ని తీసుకొచ్చి షౌకత్‌అలీ తన ఇంటి ముందు వరండాలో పడుకోబెట్టి మిగిలిన ఇద్దరు నిందితులైన మహ్మద్‌బాష లాలు, అబ్దుల్ కలాంతో కలిసి పరారయ్యారు. యాస్మిన్ తల్లి ఈనెల 14న ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిత్తూరు రెండో పట్టణ పోలీసు సిఐ డి.నెట్టికంటయ్య కేసు నమోదు చేశారు. ఒకటో పట్టణ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్, ఎస్ఐలు సుగుణ, బలరామయ్యతో కలిసి ప్రత్యేక బృందాలుగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మంగళవారం నిందితులు షౌకత్ అలీ (56), మహ్మద్‌బాషా అలియాస్ లాలూ (29)లను అరెస్టు చేసి అర్బన్ తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.పరారీలో ఉన్న మరో నిందితుడు అబ్దుల్ కలాంను త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో నిరంతరం శ్రమించిన ఇన్స్పెక్టర్లు నెట్టికంటయ్య, మహేశ్వర్, ఎస్ఐ లు సుగుణ, బలరామయ్య క్రైం పార్టీ సభ్యులు బాబు, తవ్వరాజ్, రఫీ, వెంకటేష్ తదితరులను చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారు.

క్రీడా హబ్‌గా తిరుపతిని తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి - క్యాంపస్

రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో శాప్ ఆధ్వర్యంలో క్రీడాసదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాజాగా తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన అత్యాధునికీకరణ పనులను ముఖ్యఅతిథిలుగా హాజరైన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శాప్ ఛైర్మన్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అత్యాధునికరించిన ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం, రైఫిల్ షూటింగ్ రేంజ్, మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహావిష్కరణ, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీనా, పికిల్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, విద్యుత్ లైటింగ్ అధునికీకరణ పనులను ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్లతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత వైసిపి హయాంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ.120 కోట్లు కాజేసిందన్నారు. స్పోర్ట్స్ కోటా మూడు శాతాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. శ్రీనివాస స్పోర్ట్స్ స్టేడియం 800 మందికి పైగా క్రీడాకారులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ స్టేడియంకు టిటిడి కోటి రూపాయల నిధులను కేటాయించిందని పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి అన్నారు. తిరుపతి ఎడిఫై విద్యాసంస్థల అధినేత



పెనుమాడు ప్రణీత్ క్రీడాకారులకు తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. రూ.2 లక్షల రూపాయలతో ఆర్ఒ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గుంటూరుకు చెందిన హాట్రిక్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రొప్రయిటర్ అండ్ బ్రదర్స్ శ్రీరామ్ క్రీడాకారుల ప్రయోజనార్థం రూ.2లక్షలతో సమకూర్చిన క్రీడాసామగ్రిని ప్రజాప్రతినిధుల చేతులు మీదుగా క్రీడాకారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి మాజీ శాసనసభ్యురాలు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నర్సింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్లు ఆర్‌సి మునికష్ణ, ముద్ర నారాయణ, తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల కన్నా.. ప్రభుత్వ పాఠశాలలే మిన్న: ఎంఈవో

ప్రజాశక్తి- కార్వేటినగరం :కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లబిస్తోందని ఎంఈవో విజయకుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఎంఈవో 1,ఎంఈవో 2 మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని పిలుపునిచ్చారు. మండలంలోని ఉపాధ్యాయులు పాఠశాల పరిధిలోని ఆవాస ప్రాంతాలలో ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడిలో చేరేలా చూడాలన్నారు. అనంతరం ఎంఈవో2 మనోజ్కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేత దిశగా ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోందని గుర్తు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కోటేశ్వరరావు, గాయత్రీ దేవి, అంగన్వాడీ సిబ్బంది. సీఆర్పీలు.. పలువురు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండల టాపర్లు



ప్రజాశక్తి రొంపిచర్ల: రొంపిచర్ల మండలంలోని వివిధ పాఠశాలల్లో 265 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 154 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 111 మంది విద్యార్థులు ఫెయిలయ్యారని ఎంఈఓ డి. శ్రీనివాసు లు తెలిపారు. రొంపిచర్ల మండలం మొత్తం 58.11 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వగా మండల టాపర్ గా ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని వి రిషిత 586 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ద్వితీయ స్థానం ఇ. భరత్ కుమార్ నాయుడు 578 మార్కులు, బి జోయ 565 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. కే మేఘనాథ 562 మార్కు లు టి సాయి ప్రియ 549 మార్కులు , వై భువనేశ్వర్ 548 మార్కు లు, కె గౌతం 547 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

ఘనంగా గురుకులం వార్షికోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణంలోని ఎస్టి మినీ గురుకుల పాఠశాల (బాలికలు)లో వార్షికోత్సవ వేడుకలు మినీ గురుకులం హెడ్మాస్టర్ మేరీ ప్రియత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డి.ఎస్.పి డాక్టర్ గీతా కుమారి హాజరై వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థులకు విద్యా సంవత్సరంలో అత్యధిక హాజరు శాతం కలిగిన వారికి బహుమతులు అందించారు. మయూరి శ్యామ్ యాదవ్ దాతత్వంతో 12 మంది విద్యార్థునులచే ప్రతి నెల క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



పదిలో రామకుప్పం 50.6 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో 50. 6 శాతం ఉత్తీర్నత సాధించారని ఎంఈవోలు తెలిపారు. రామకుప్పం ప్రభుత్వ బాలికల పాఠశాలలో సబిహ సదాఫ్ విద్యార్థిని (571) మార్కుతో మండల టాపర్ గా నిలిచింది. రెండో స్థానంలో చెల్దిగాని పల్లికి చెందిన అనుశ్రీ (570)మార్కులు,మూడవ స్థానంలో పాండ్యలమడుగు విద్యార్థిని కీర్తన (567) మార్కులు సాధించారు. విజిలాపురం ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని ,విద్యార్థులను ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. సబిహ సదాఫ్ విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.కాగా మండలంలోని 22 పాఠశాలలనుండి 679 మంది పరీక్షలు రాయగా 344 మంది మాత్రమే పాస్ అయ్యారు. . ఈ కార్యక్రమంలో మునస్వామి, నారాయణ చారి, ఆనంద రెడ్డి, నరసింహులు, ఆంజనేయ రెడ్డి , చిన్నకృష్ణ, చలపతి,పాఠశాల చైర్మన్లు కేశవరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో 60.75 శాతం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మూడు ప్రైవేటు, ఐదు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు 321 మంది విద్యార్థులు రాయగా 195 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 126 మంది విద్యార్థులు ఫెయిలయ్యారని మండల ఎంఈవో తెలిపారు.

ఎస్ఆర్‌పురం మండల టాపర్ విష్ణు



ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్‌పురం మండలం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్లా గుంట గ్రామానికి చెందిన నరసింహులు ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు 581 మార్కులతో మండల టాపర్ గా నిలిచాడు. ద్వితీయ స్థానంలో 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన ప్రహ్లాధన్, రోజా దంపతుల కుమార్తె నవ్య శ్రీ 576 మార్కులు సాధించారు. తృతీయ స్థానంలో 49 పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామానికి చెందిన భాస్కర్ నాయుడు పద్మ దంపతుల కుమారుడు హరి శంకర్ నాయుడు 569 మార్కులతో మండల టాపర్ గా నిలిచారని మండల విద్యాధికారులు అరుణాచలం రెడ్డి, సబర్మతి తెలిపారు. మండలం లో ఆరు ప్రభుత్వ పాఠశాలలో నాలుగు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 284 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇందులో 87 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఎస్ఆర్ పురం మండలంలో పదవ తరగతి పరీక్షలలో 30 శాతం పాసయ్యారు.

వెదురుకుప్పం మండల టాపర్



ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని జక్కదొన ఉన్నత పాఠశాలలో పదిలో ఎస్ మేఘన 578 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఎంఈఓ దాము మీడియాకు తెలిపారు. ఈ బాలికను విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు.

యాదమరి ప్రథమ స్థానం భూమిక



ప్రజాశక్తి -యాదమరి: యాదమరి మండలంలో 412 మంది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పరీక్షలు రాయగా 265 మంది విద్యార్థులు పాసై 64 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవోలు రుక్మిణి, ప్రసాద్ తెలిపారు. పదిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డికే చెరువు విద్యార్థిని భూమిక (576) మార్కులతో మండలంలో ప్రథమంగా నిలిచారు. కే గొల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్రాక్షాయిని (563) , కే మహేష్ (555), ఏడు గురు విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు ,పాఠశాల స్కూల్ కమిటీ అభినందించారు.

పదిలో 96 శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి- గుడిపాల: గుడిపాల మండలం 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి హసన్ భాషా గణపతి ఒక ప్రకటనలో తెలిపారు . గుడిపాల మండలంలో 274 మంది పరీక్షకు హాజరుకాగా 262 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలోనీ కమ్మతిమ్మా పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సింధు భార్గవి 564 మార్కులతో మొదటి ర్యాంకును సాధించారని తెలిపారు. దేవి విద్యా మందిర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏఎల్‌పురం వంద శాతం, బొమ్మసముద్రం శ్రీరంగంపల్లి 97 శాతం, కమ్మతిమ్మ పల్లి 95 శాతం, నరహరిపేట 96 శాతం, చిత్తపార 88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

బంగారుపాళెంలో 55.41 శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడిన ఫలితాల్లో మండలం 55.41 శాతం సాధించినట్టు ఎంఈవో నాగేశ్వరరావు తెలిపారు మండలంలో 785 మంది పరీక్షకు హాజరుకాగా 435 మంది ఉత్తీర్ణత సాధించారని మండలంలో 55.41 శాతం ఫలితాలు సాధించారని మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని ఏపీ హేమ 592 మార్కులతో మండల మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని రెండవ స్థానం విజేత ఉన్నత పాఠశాల విద్యార్థి జాష్ణవి 587 మార్కులతో రెండవ స్థానంలో సాధించారని తెలిపారు. బంగారుపాలెం ఉన్నత పాఠశాల 40 శాతం జిల్లా పరిషత్ పాఠశాలలు మంగళపల్లి 62శాతం ,గుండ్లకట్ట మంచి 29శాతం , బోడబండ్ల 50 శాతం, మొగిలి మిట్టూరు 54 శాతం, టేకుమంద 55శాతం, ఎగువ రాగి మాను పెంట 36శాతం, తుంబ కుప్పం 44 శాతం , తుంబ పాల్యం 47శాతం ,పిడివి కంద్రిగ 40శాతం, తంబుగానిపల్లి 10శాతం , ఎస్ వి ఎస్ నల్లగాడు 56శాతం ,ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల 40 ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గురుకుల విద్యార్థినుల ప్రభంజనం



ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండలంలోని కమ్మనపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారు. ఈ పాఠశాలలో 81 మంది విద్యార్థినులు 81 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. మంజుల , చందు సంయుక్తంగా టాపర్‌గా నిలిచారు. ఇద్దరూ 590 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. 589 మార్కులతో లక్ష్మి పుణతి ద్వితీయం సాధించారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ స్థానంలో నిలిచిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన విద్యార్థినిలకు పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపల్ శోభ కృతజ్ఞతలు తెలిపారు.

పులిచెర్ల విద్యార్థుల ప్రతిభ



రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఖుశ్నీ హజ్ 587 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. ద్వితీయ స్థానం సబిహా ఫిర్దోస్ 576 మార్కులు, తృతీయ స్థానం ఆఫాన్ 563 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.

పదిలో కత్తెరపల్లి ప్రభంజనం



ప్రజాశక్తి- కార్వేటినగరం: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో కత్తెరపల్లి ఉన్న పాఠశాల ప్రభజనం సృష్టించిందని ఎంఈవో ఎం విజయకుమార్ అన్నారు. మండలంలో 411 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 294 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో 71.5 శాతంగా నమోదైందని, ఇందులో భాగంగా కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో అత్యధిక శాతం మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి మండలంలో మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. ఎం ప్రశాంత్ (576) మార్కులతో సాధించి మండల టాపర్‌గా నిలిచాడని, అదే పాఠశాలకు చెందిన చిన్ని (534) సాధించి ద్వితీయ స్థానం, ఎన్. గాయత్రీ (534) సాధించి తృతీయ, తరణ్ 519, హారిక 519 మార్కులు సాధించి నాల్గవ స్థానంలో నిలిచారన్నారు. కేఎం పురం ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్ జ్యోష్ (537) మార్కులు సాధించారని, కార్వేట నగరం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఉమామహేశ్వరీ (533) మార్కులతో ఆ పాఠశాల టాపర్‌గా నిలిచినట్లుపేర్కొన్నారు. కార్వేటినగరం లో ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హేమంత్ (536) మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడన్నారు. శ్రీలక్ష్మీనరసింహా (ప్రైవేటు) పాఠశాలకు చెందిన విశ్వవాసురాయల్ (580) మార్కులు సాధించారని తెలిపారు. కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మండల టాఫర్‌గా ప్రశాంత్, జ్యోష్ రాజ్, ఎం ఉమామహేశ్వరీ, హేమంత్ ఉత్తీర్ణులయ్యారన్నారు.

'ఇంపల్స్' విద్యార్థులు విజయభేరి



ప్రజాశక్తి -పుంగనూరు: పదవ తరగతి ఫలితాల్లో ఇంపల్స్ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారని ప్రిన్సిపల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంపల్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారని చెప్పారు. డి ఇందు వర్షిని 600 మార్కులకు 590 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అబ్ధిజ వర్ష 589, బి నాగ జస్మిత 589 మార్కులను సాధించి మొదటి ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుసగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడం లో పాఠశాలలో చక్కని ప్రణాళిక, బోధన కారణమని తెలిపారు. తల్లిదండ్రుల సమక్షంలో స్కూల్ టాపర్స్ ను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో విడుదలైన జేఈఈ- ఐఐటీ మెయిన్స్ లో కూడా ముగ్గురు విద్యార్థులు 98 పర్సంటేజీ సాధించా రని చెప్పారు. ఈ ఏడాది విడుదలైన నవోదయ ఫలితాల్లో అర్బన్- ఓపెన్ - కేటగిరి నుండి వై దీపిక ఎంపిక కావడం కూడా ఇక్కడ బోధన సంకేతమని చెప్పారు.

కుప్పం పబ్లిక్ పాఠశాల విద్యార్థుల సత్తా



ప్రజాశక్తి -కుప్పం టౌన్ : కుప్పం పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పదిలో సత్తా చాటారని పాఠశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలు ఏవైనా బిసిఎన్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం ప్రశంసించదగ్గ విషయమన్నారు. ఎస్ఎస్సి బోర్డు విడుదల చేసిన పరీక్ష ఫలితాల ప్రకారం తమ పాఠశాల విద్యార్థులు 600 మార్కులకు పి. కిరణ్ కుమార్ 586, అక్షర 580, కె రుచిత 579 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచినట్లు తెలిపారు. 18 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించగా, 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. తెలుగులో ఒకరికి, హిందిలో ఒకరికి, గణితంలో ఇద్దరికి, సోషియల్ లో తొమ్మిది మంది వందకి 100 మార్కులు వచ్చాయని, మిగతా విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థు లను వారికి బోధించిన ఉపాధ్యాయులను పాఠశాల చైర్ పర్సన్, బిసిఎన్ విద్యా సంస్థల సీఈఓ యన్ సాగర్ రాజ్, ప్రధానోపా ధ్యాయు రాలు దమయంతి, బి ప్రియ అభినందించారు.

సదుం విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్ : ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన్ వర్ష 565 మార్కులు, ఎం సైదు సాబ్ 562 మార్కులు, ఎస్. సోఫియా అంజుమ్ 527 మార్కులతో పాఠశాల టాపర్స్‌గా నిలిచారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై జయకుమార్ రెడ్డి బుధవారం సదుం విలేకరులకు తెలిపారు. 121 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్ష లు రాయ గా 119 విద్యార్థి ని విద్యార్థు లు పాసైనట్లు ఆయన తెలి పారు. 14 మంది విద్యార్థిని విద్యార్థులు 500 మార్కు లు పైగా ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు.

సోమలలో 76 శాతం ఉత్తీర్ణత



ప్రజాశక్తి -సోమల: పదవ తరగతిలో సోమల మండలం 76 శాతం ఫలితాలు సాధించింది. మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మూడు ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో మొత్తం 358 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 271 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 87 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు మొత్తం 76 శాతం ఫలితాలు వచ్చినట్టు ఎంఈఓ లు కేశవరెడ్డి, శివరత్నమ్మ తెలిపారు. పెద్ద ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భాను ప్రకాష్ 577 మార్కులు సాధించి మండ ల టాపర్‌గా నిలిచాడు. సోమల జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలకు చెందిన వంశీ సాయి 571 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కందూరు సాయి చరణ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి దీపక్ 580 మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు.

పదిలో ఒకే సారి తండ్రీ, కుమార్తె ఉత్తీర్ణత



రొంపిచర్ల: రొంపిచర్ల మండలం పాలెం వీధికి చెందిన బి షబ్బీర్ 1996లో పదవ తరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయ్యారు. ఆ సమయంలో ప్రమాదంలో గాయపడి మళ్లీ పరీక్షలు రాలేకపోయాడు. ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో తన కుమార్తె బి సమీనా తోపాటు షబ్బీర్ కూడా పరీక్షలకు హాజరయ్యాడు. ఈ పరీక్షలలో కుమార్తెతో పాటు తండ్రి కూడా ఉత్తీర్ణులయ్యారు. కుమార్తె సమీనాకు 309 మార్కులు రాగా, షబ్బీర్ కు 319 మార్కులు వచ్చాయి. పట్టుదలతో ఉత్తీర్ణులైన షబ్బీర్ కు పలువురు అభినందనలు తెలిపారు.

'వివేకానంద ' మండల టాపర్



ప్రజాశక్తి -శాంతిపురం: బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల 82.35 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ పాఠశాలకు చెందిన కే భవ్య 574 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. అలాగే ఏ సాహిత్య అంజుమ్ 568 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మండల టాపర్లుగా నిలిచిన వీరికి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఆశ శంకరప్ప, పాఠశాల హెడ్మాస్టర్ అమ్మో మాలతి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 19 ఉన్నత పాఠశాలలకు కలిపి 57.45 శాతం ఉత్తీర్ణత సాధించారు. తులసి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన కె.ఆర్ హిందూజా 567 మార్కులు, పెనుమాకుల పల్లె జడ్పీహెచ్ఎస్ కు చెందిన బి గుణ శ్రీ 563 మార్కులతో టాపర్లుగా నిలిచారు.

జిడి నెల్లూరు విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం పదవ తరగతిలో 522 మంది విద్యార్థులకు 285 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డిలు తెలిపారు. మండలంలో ప్రభుత్వ స్కూల్స్ లో 55శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. కాలేపల్లి హైస్కూల్‌లో ఆర్. యోగిత 583 మార్కులతో మండలం టాపరుగా నిలిచారు. నెల్లేపల్లె హై స్కూల్ విద్యార్థి హితేష్ 581 మార్కులతో పి హితేష్ మండలంలో రెండవ స్థానం, గంగాధర్ నెల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థిని 581 మార్కులతో ఎం. లక్ష్మి దీక్షిత రెండవ స్థానం లో నిలిచారు. వారికి ఎంఈఓ లు ఇద్దరు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం మండలం పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 551 మందికి 373 మంది 68శాతం ఉత్తీర్ణులు కాగా ప్రైవేటు పాఠశాలలు 137 మందికి 132 మంది 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు అభినందించారు.



ప్రభుత్వ పాఠశాలలో విజయ్ ప్రథమ స్థానం


ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల లో విద్యార్థి 10 వ తరగతి ఫలితాల్లో ఎం విజయ్ 562 మార్కులు తో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

పదిలో మెరిసిన పాత్రికేయుడి పుత్రుడు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదవ తరగతి పరీక్షల్లో విశాలాంధ్ర దినపత్రిక విలేకరి వెంకటేష్ కుమారుడు కచ్చేపల్లె తనీష్ కుమార్ విశేష ప్రతిభ కనబరిచాడు. ఈ విద్యార్థి 569 మార్కులు సాధించాడు. కచ్చేపల్లె తనీష్ కుమార్ పట్టణం లోని వివేకానంద పాఠశాలలో చదివాడు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన తనీష్ కుమార్ ను పలువురు అభినందించారు. కాగా భవిష్యత్తులో ఇంజనీర్ కావాలన్నదే తన లక్ష్యమని కచ్చపల్లి తనీష్ కుమార్ పేర్కొన్నాడు.

పదిలో విజ్ఞాన జ్యోతి స్కూల్ హవా



ప్రజాశక్తి - వరదయ్యపాలెం: బుధవారం విడుదలైన పది పరీక్ష ఫలితాలలో విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు 583 మార్కులు సాధించిన దివ్య దర్శిని స్కూల్ టాపర్గా నిలిచింది 44 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్లో కరస్పాండెంట్ దామోదర్ రెడ్డి తెలిపారు. స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థిని ప్రిన్సిపల్ రామ్మోహన్ పలువురు అభినందించారు.

సెయింట్ ఆన్స్ హవా

పదిలో మండలానికి చెందిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 553 మార్కులు సాధించిన మంజు స్కూల్ టాపర్ గా నిలిచింది. 19 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఫాదర్ మార్టిన్ ఫిలిప్ తెలిపారు 97 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల ఖ్యాతిని పెంపొందించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాల్లో బోనుపల్లి 'భళా'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో తొట్టంబేడు మండలం బోనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు భళా అనిపించారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి ప్రథమంగా నిలిచారు. వై లేనిన, పి. యువరాజు 550 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్లు నిలిచారు. పేదింటి విద్యార్థి లీలా రేవంత్ 527 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, నూరు శాతం ఫలితాలను సాధించడానికి కారణమైన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ అభినందించారు.

పెద్దకన్నలి విద్యార్థుల టాప్ ర్యాంక్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎల్. జ్యోతిస్వర్ 582 మార్కులతో, పి పూజిత 559 మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు.

వసుంధర జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న క్యాన్సస్ హోటల్లో వసుంధర గోల్డె అండ్ డైమండ్స్ వారు ఏర్పాటు చేసిన రెండు రోజుల (23,24)జ్యువలరీ ఎగ్జిబిషన్ ను తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసుంధర గోల్డ్ అండ్ డైమండ్ అంటే మనందరికీ తెలిసిన బ్రాండే,అందరికీ అందుబాటులో గోల్డ్ అండ్ డైమండ్స్ అందించడం వీరి ప్రత్యేకత అన్నారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ లలో బ్రాంచులు కలిగి ఉన్న వీళ్ల ప్రతి సంవత్సరం లాగానే తిరుపతిలో రెండు రోజులు జ్యువెలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన కలెక్షన్స్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటాయని తెలిపారు. ప్రజల అవకాశానికి చేర్చుకోవాలని ఆమె కోరారు. అనంతరం వసుంధర గోల్డెన్ అండ్ డైమండ్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ రానున్న అక్షయ తృతీయాను దృష్టిలో ఉంచుకొని తిరుపతి, తిరుపతి పుర ప్రజలకు అందుబాటులో మంచి మంచి కలెక్షన్స్ ఏర్పాటు చేశామన్నారు. మహిళలందరికీ నచ్చే విధంగా చిన్న కలెక్షన్ నుంచి పెద్ద కలెక్షన్స్ వరకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అంతేకాక విజయవాడ షోరూమ్ ప్రారంభించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రత్యేక లక్కీ డ్రామా ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో రెండు లక్షల పైన కొనుగోలు చేసిన వారికి కూపన్ ఇస్తామన్నారు.

నేడు లక్కీడ్రా

గురువారం సాయంత్రం 7 గంటలకు నిర్వహించే లక్కీ డ్రా లో కూపన్ ద్వారా గెలుపొందిన వారికి డైమండ్ రింగ్ బహుమతిగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వసుంధర గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహకులు,సిబ్బంది పాల్గొన్నారు.

హిమజ విద్యార్థుల విజయ దుందుభి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలో హిమజ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. కె శ్రావ్య 571/600, మార్కులతో ప్రథమ స్థానం, ఎస్ భువనశ్రీ 570/600 మార్కులతో ద్వితీయ స్థానం, సి చరిష్మా 569/600 తృతీయ స్థానంలో నిలిచారు, 72 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు 600 మార్కులకు 500కు పైగా మార్కులు సాధించారు. అని పాఠశాల చైర్మన్ ఎం హిమజా చైర్మన్ యం. సురేంద్ర రాజు , కరస్పాండెంట్ యం. నిషీధ రాజు డైరెక్టర్ యం. రేష్మ , ప్రధానోపాధ్యాయులు తేజోవతి, విద్యార్థులను ఇతర ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల హవా



ప్రజాశక్తి -నాగలాపురం: 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి పరీక్షలలో నాగలాపురం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఫలితాలు ఆశాజనకంగా ఉన్నందుకు మండల విద్యాశాఖ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో 353 మంది పరీక్షలు రాయిగా 292 మంది ఉత్తీర్ణత 83శాతం పొంది నట్లు మండల విద్యాశాఖ అధికారి బాబయ్య , జనార్ధనరాజు తెలిపారు. ఈ ఫలితాలు వెనక విద్యార్థుల కృషి ఎంతో అభినందనీయమని దానికి తగినట్లుగా ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ వారు నూరు రోజులు యాక్షన్ ప్లాన్ తయారుచేసి పిల్లలను ప్రణాళికా బద్ధంగా చదివించి, ఆదివారం కూడా స్పెషల్ క్లాసులు జరిగేలా చూడడం ద్వారా ఇలాంటి ఫలితాలను సాధించడం చాలా గౌరవమని ప్రభుత్వ పాఠశాలల మీద తల్లిదండ్రులకు ఒక మంచి అభిప్రాయం కలిగేలా మంచి సందేశాన్ని ఇచ్చినట్టు జరిగిందన్నారు. ఇందులో భాగంగా నాగలాపురం ఫలితాలను సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ నాగలాపురం. 110 మంది విద్యార్థులకు గాను 108 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 80శాతం రిజల్ట్ తో ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యా యులు కస్తూరయ్య తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం వరుసగా లీలా ప్రసాద్ (575) శ్రీనిధి(570), గాయత్రి (546) నాగలాపురం ప్రభుత్వ పాఠశాల ప్లస్ కైవసం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య తెలిపారు. మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారికి బోధించిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ డి అయ్యప్ప ప్రశంసించారు. ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలలో నూరు శాతం రిజల్ట్ సాధించి నేడు 10వ తరగతి ఫలితాల్లోనూ మంచి ఉత్తీర్ణతను సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం మండల స్థాయిలో ర్యాంకులు సాధి విద్యార్థులను , వారి తల్లిదండ్రులను హెచ్ఎం అభినందించారు.

పదిలో 85.2 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -రామచంద్రాపురం : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్సిపురంలో 9 ప్రభుత్వ పాఠశాలలో 85.2 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు జయవేలు తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 213 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కే కే వి పురం ఉన్నత పాఠశాల నాగూర్ కాలనీకి చెందిన షహనాజ్ 570 మార్కులతో ప్రథమ స్థానం, కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల పీవీ పురానికి చెందిన హరి ప్రసాద్ రెడ్డి 566 మార్కులతో ద్వితీయ స్థానం, కేకేవీ పురం ఉన్నత పాఠశాల వడ్డిపల్లెకు చెందిన రిషిత 557 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. కేకేపురం ఉన్నత పాఠశాల 96 శాతం కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల 92శాతం తో మొదటి రెండు స్థానాలు సాధించాయి. కమ్మ కండ్రిగ ఉన్నత పాఠశాల 68 శాతం తో చివరి స్థానంలో నిలిచింది. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పది పరీక్షల్లో



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థినుల విజయకేతనం



ఉత్తమ మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థినులు

ప్రజాశక్తి- కోట: కోట మండల స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. కే కుసుమ (590), వంజివాక అర్పితా నిస్సి (581) మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చూపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 65 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు: చిన్న గొట్టిగల్లు ప్రభుత్వ పాఠశాలలో 67 మంది పరీక్ష రాయగా 43 మంది, భాకరాపేట హైస్కూల్లో 49 మందికి 35 మంది రంగన్న గారి గడ్డ హైస్కూల్లో 15 మందికి ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. 600 కు గాను కె జాహ్నవి 578, ఎస్ సోనియా 559, ఎం గుణశేఖర్ 552 సాధించారని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. మొత్తం 131 మంది పరీక్ష రాయగా అందులో 85 మంది ఉత్తీర్ణత సాధించి 65 శాతం గా నమోదయిందని తెలిపారు. భాకరాపేట నారాయణ స్కూల్ నూరు శాతం సాధించిందని కరస్పాండెంట్ మోహన్ తెలిపారు. పద్మశ్రీ తస్కీన్లు 563 మార్కులు సాధించారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - గూడూరు గూడూరు మండల పరిధిలోని చెన్నూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. నలగర్ల రమ్య శ్రీ 600 మార్కులకు 572 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారని డిప్యూటీ డిఈవో సనత్ కుమార్ తెలిపారు. గూడూరు భవ్య శ్రీ 570 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , తల్లి దండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నలగర్ల రమ్యశ్రీ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి , ఐఏఎస్ అవ్వాలని తెలిపారు. అనంతరం గూడూరు భవ్య శ్రీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి డాక్టర్ అయి పేదలకు సేవ చేయాలని తెలిపారు.

లిటిల్ ఏంజెల్స్ ప్రభంజనం



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పదో తరగతి ఫలితాలలో లిటిల్ ఏంజెల్స్ ప్రభంజనం సృష్టించింది 595 మార్కులతో ఏ పూజిత స్కూల్ టాపర్గా నిలిచారు 587 మార్కులతో కే కృష్ణవేణి 580 మార్కులతో కే నరసింహులు ఉత్తమ ఫలితాలు సాధించారు . పరీక్షకు హాజరైన 59 మంది విద్యార్థులలో 41 మంది 500 పైన మార్పులు సాధించడం విశేషం పరీక్ష రాసిన అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులై వందశాతం ఫలితాలు సాధించడం ఈ పాఠశాలకు విద్యార్థుల పట్ల అంకితభావాన్ని తెలిపింది. ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడంలో భాగస్వాములైన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి కోఆర్డినేటర్ సుధేష్ణ అభినందనలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల టాపర్ నైస్ స్కూల్



ప్రజాశక్తి - వరదయ్యపాలెం: పదిలో మండల టాపర్గా నైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిలిచిం ది. 587 మార్కులు సాధించి పావని మండల టాపర్ గా నిలిచింది. 35 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్లో కరస్పాండెంట్ మొద్దు మోహన్ తెలిపారు. మండల స్థాయిలో పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపినందుకు విద్యార్థిని కి పలువురు అభినందనలు తెలిపారు.

ఉగ్రవాదుల దాడులు హేయం: జనసేన

ప్రజాశక్తి- సత్యవేడు: పర్యాట కులపై ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై దాడులు జరిపి హతమార్చడం హేయమైన చర్య అని సత్యవేడు జనసేన మండల అధ్యక్షులు రూపేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయం సమీపంలో పార్టీ జెండాను అవనతం చేసి సగం వరకు దించారు. ఈ సంఘటన ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అక్కడి ప్రభుత్వం భద్రతను కట్టుదిట్టం చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్ చెర్రీస్ ప్రభంజనం

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): పది ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని రెడ్ చెర్రీస్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ ఎన్.సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. 600 మార్కులకు గాను టి.మోక్షప్రియ 596, ఏ.డోలాశ్రీదుర్గ 594, ఏ.రితన్య, బివి.నిషాంత్ 593 మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచారన్నారు. 590 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 580కి పైగా 25 మంది, 570కు పైగా 52 మంది విద్యార్థులు మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను నమోదు చేశారన్నారు. ఈ విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



'మంగళం ట్రెండ్స్' విజయదుందుభి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో మంగళం ట్రెండ్స్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఘనవిజయం సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. పాఠశాల టాపర్ గా సి. జ్యోతిష్ 564, రేణుక 563, శశి కుమార్, పూనందేవి 551 మార్కులు సాధించారన్నారు. 20 మంది విద్యార్థులు 500కు మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘనవిజానికి మూల కారణమైన విద్యార్థులకు కృషి, వారికి మంచి తోడ్పాటు అందించి ఉత్తమ విజయానికి కారణమైన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆనందిస్తున్నామన్నారు.



సెవెన్ హిల్స్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి తిరుపతి సిటీ: ఎస్ఎస్‌సి- 2025 పబ్లిక్ పరీక్షల ఫలితాలలో తిరుపతి సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేశారని ఆ స్కూల్ కరస్పాండెంట్ హరినాథ శర్మ, ప్రధానోపాధ్యాయురాలు హేమలత తెలిపారు. పది ఫలితాలలో తమ విద్యార్థులు 600 మార్కులకు గాను 593 మార్కులతో ప్రథమ స్థానం, 588 మార్కులతో ద్వితీయ స్థానం, 586 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. 500 మార్కులు పైన 34 మంది విద్యార్థులు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ఘనత సెవెన్ హిల్స్ హైస్కూల్ సాధించిందన్నారు. ఈ విజయం పట్ల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. బాధ్యతాయుత చదువు క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకిత భావంతోనే తమ విద్యార్థులు ఈ ఫలితాలు సాధించారని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



ప్రసన్న భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పదవ తరగతి ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని ప్రసన్న భారతి ఎడ్యుకేషనల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించాలని పాఠశాల వ్యవస్థాపకులు ఈశ్వరయ్య తెలిపారు. 586 మార్కులతో లిఖిత సాయి ప్రథమస్థానం, 583 మార్కులతో శివప్రసాద్ ద్వితీయస్థానం, 579 మార్కులతో యోగిత తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 550కి పైగా 10 మంది విద్యార్థులు, 500కు పైగా 21 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. ఈ గొప్ప విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల కృషిని కొనియాడారు.

పది ఫలితాల్లో 'ఎస్ఎం' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పదవ తరగతి ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని ఎస్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని కరస్పాండెంట్ మెహబూబ్ బాష తెలిపారు. 593 మార్కులతో అర్షియా పాఠశాల టాపర్‌గా నిలిచారన్నారు. 568 మార్కులతో సౌమ్యశ్రీమణి రెండవస్థానం, కదిరి 546 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన అర్షియాకు రూ.10వేల చెక్కును ప్రోత్సాహకంగా అందించినట్లు తెలిపారు.



విద్యార్థికి నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న కరస్పాండెంట్ మెహబూబ్ బాషా

గీతం విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని గీతం పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. 589 మార్కులతో అచ్యుత్ కుమార్ స్వామి పాఠశాల టాపర్‌గా, 584 మార్కులతో రేణుక ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 83 మంది విద్యార్థులలో 16 మంది 570, 30 మంది 550, 54 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణతను సాధించారన్నారు. 100కి 100 గణితంలో 7 మంది, సైన్స్‌లో ముగ్గురు, సాంఘిక శాస్త్రంలో ఒకరు, తెలుగు, ఆంగ్లం, హిందీ సబ్జెక్టుల్లో 18 మంది విద్యార్థులు 99 మార్కులు సాధించారన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి, చైర్‌పర్సన్ పాలడుగు విజయ విద్యార్థులను అభినందించి పుష్పగుచ్ఛాలను అందించారు.



పదిలో ప్రభాత్ విద్యార్థుల ప్రతిభ





ప్రజాశక్తి- తిరుపతి సిటీ : పదోవ తరగతి ఫలితాలలో ప్రభాత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ వి.జ్యోతి తెలిపారు. భవానినగర్‌లోని ఆ స్కూల్ ప్రాంగణంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ఎస్.ధరిణి 559, బి.రోహిత్ 549, ఏ.తనుష్ 539, ఎస్.నివేదిత 536, ఏ.కీర్తి ప్రియ 528, చరిత 519, జాహ్నవి 503, వర్షిత 500 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.

నలంద విద్యార్థుల విజయదుందుభి



ప్రజాశక్తి తిరుపతి సిటీ: పదవ తరగతి ఫలితాల్లో నలందా హైస్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలతో విజయదుందుభి మ్రోగించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ ఓబుల వెంకట రమణారెడ్డి, డైరెక్టర్ ఆనంద్ రెడ్డి తెలిపారు. స్థానిక కొత్తపల్లిలోని ఆ స్కూల్ ప్రాంగణంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థి కే.జోష్ణ 581, పి.చతురారెడ్డి 575, ప్రణతి 562, జి.స్నేహ 557, కె.డింపు ప్రియా 550 మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారన్నారు. తమ విద్యార్థులు 14 మంది 500 పైగా మార్కులు సాధించారని వెల్లడించారు. ఉత్తమ విద్యాబోధన విద్యార్థుల కృషి, పట్టుదల కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయాన్ని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

సత్తా చాటిన శ్రీనివాస విద్యార్థులు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ సుబ్రమణ్యం రాజు తెలిపారు. పాఠశాల టాపర్‌గా సి.చరణ్ తేజ 581, వి.చాతుర్య 579, ఆర్.మేఘన 568, వి.మీనాక్షి 568 మార్కులు సాధించారని, 550కి పైగా 8 మంది విద్యార్థులు, 17 మంది విద్యార్థులు 500 మార్కులతో మంచి పాస్ పర్సంటేజ్ నమోదు చేశారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వి.మంజుల అభినందించారు.

శతకొట్టిన ఎంజీఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పదో తరగతి ఫలితాల్లో ఎంజీఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. కే.చరితాదేవి 582, ఎస్.కే హెమీనా 569, జి.సంధ్య 567, యు.కరిష్మా కుమారి 567, అభిషేక్ రాజ్ 562 మార్కులు సాధించి పట్టణ స్థాయిలో టాపర్లు నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూరి అభినందించారు.



ప్రతిభ చాటిన 'ఎస్ఆర్' విద్యార్థులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని ఇనుమడింప చేశారని విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి అన్నారు. జి. నిఖిల్ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారన్నారు. నీలిమ 584, వైష్ణవి 581, జస్మిత 573, 90 మంది విద్యార్థులలో 59 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జి రమేష్, అశోక్ రెడ్డి, ప్రిన్సిపల్ ఉమాదేవి అభినందించారు.



సత్తా చాటిన మాతృశ్రీ

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాలలో మాతృశ్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ నాయుడు తెలిపారు. స్థానిక రైల్వే కాలనీలోని ఆ స్కూలు వద్ద ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. తమ విద్యార్థి ఎం.రెడ్డిసాయి నాయుడు 588 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచాడని, ఎస్.పవన్ 587, కె.లక్ష్మి జ్ఞానాక్షాయ 584, జి.కార్తీక్ 581, ఏ.తేజ 580 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. తమ స్కూలుకు చెందిన 38 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు.



'రవితేజ' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంగళం పరిధిలోని రవితేజ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ రవి తెలిపారు. జి.తేజస్వి 577, వేదవతి 576, జె. లోకేష్‌కృష్ణ 572, మోక్షిత 568 మార్కులు సాధించారన్నారు. ఒలంపియాడ్ పరీక్షలలో ఎం.పూర్విక, జి.దీపక్, వెంకటసాయి గోల్డ్ మెడల్ ప్లస్ క్యాష్ అవార్డు సాధించారిని తెలిపారు. ఎన్.నిహాంత్ రిత్విక్ గోల్డ్ మెడల్‌తో పాటు బుక్స్ ప్రైస్ అవార్డు, 9 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని, ఐఐటి పరీక్షలలో 12 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించారని తెలిపారు.

ప్రతిభ చాటిన సంసిద్ధి క్యాంఫోర్డ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని ప్రతిష్టాత్మక సంసిద్ధి క్యాంఫోర్డ్ గ్రూప్ ఆఫ్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ మహేష్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు సంధ్య 593, ధీరజ్ 592 మార్కులు సాధించగా 11 మంది విద్యార్థులు 558 పైగా మార్కులు సాధించారని, తెలుగులో ముగ్గురు, హిందీలో ఐదుగురు, గణితంలో ఇద్దరూ, సైన్సులో ఏడుగురు, సోషల్‌లో 17 మంది విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించాలని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మహేష్ అభినందించారు. ఉత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.





విజయం విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయం విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కరస్పాండెంట్ తేజోమూర్తి తెలిపారు. తమ విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించారని అలాగే వరుణ్ తేజ్ 590, శబ్నం 587, పవిత్ర 584, రిహాన్ 584, మోహిత్ రెడ్డి 582 మార్కులు సాధించారని తెలిపారు. 550 మార్కులకు పైగా 29 మంది విద్యార్థులు సాధించారని 500కు పైగా 56 మంది ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమమైన బోధనా పద్ధతులు, ఒత్తిడి లేని విద్యావిధానం తమ విద్యాసంస్థలు సాధిస్తున్న ఫలితాలకు తార్కానమని విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శైలజమూర్తి తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, శైలజమూర్తి, ప్రిన్సిపాల్ శ్రీదేవి అభినందించారు.



పది ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి తిరుపతి సిటీ: పదవ తరగతి ఫలితాలలో ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాలలో నారాయణ పాఠశాల విద్యార్థులు విజయ పతాకాన్ని ఎగరవేశారని నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు తెలిపారు. స్థానిక న్యూఇందిరా నగర్‌లో గల నారాయణ జోనల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో 596 మార్కులు సాధించిన ప్రణతి, దీపికా, హృతిక విద్యాసంస్థలు టాపర్లుగా నిలిచారని అన్నారు. 590 మార్కులు పైన 45 మంది సాధించారని తెలిపారు. విద్యార్థులను పుష్పగుచ్చాలతో ఎజిఎం ఏ.శ్రీనివాసులు, రీజినల్ ఇంచార్జి వసంత్, సురేష్, ప్రిన్సిపల్స్ అభినందించారు.

ప్రకాశం విద్యాలయ ప్రతిభ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో దొడ్డిపల్లికి చెందిన ప్రకాశం విద్యాలయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ సందీప్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి మౌనిక 587, వైష్ణవి 586, సిరి 578, అశ్రఫ్ అలీ 578, చారులత 577, మోహిత్ సాయి 577 మార్కులు సాధించారని, 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 30 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, చక్కటి విద్యా బోధనలు అందించి ఉపాధ్యాయులను అభినందించారు.



కృష్ణారెడ్డి శ్రీచైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి- పుంగనూరు

పట్టణంలో కృష్ణారెడ్డి శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కృష్ణారెడ్డి శ్రీచైతన్య గత 13 సంవత్సరాలుగా పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంటూ ఉందని తెలిపారు. క్రితిక సాయి 595 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు. సాయిలాస్య 587, రెడ్డి రచన 586, ఎస్.మహమ్మద్ కమ్రాన్ 586, పునీత్ 585 మార్కులు సాధించారని తెలిపారు. 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 40 మంది విద్యార్థులకు 550 పైగా మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు







ప్రజాశక్తి- విజయపురం: పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ఎంఈవో శ్యామల తెలిపారు. విజయపురం ఉన్నత పాఠశాలలో అలేఖ్య 592 మార్కులు సాధించి ప్రథమ స్థానం, నితీష్ కల్యాణ్ 560 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. పన్నూరు ఉన్నత పాఠశాలలో రుకేష్వర్మ 563, సంజన 527, శ్రీహరి పురంలో పాండునాథ్ 527, భాను 468, జంబాడలో ప్రియదర్శిని 522, దీపిక 513, గంగమాంబాపురంలో పుష్పలత 506, కల్పన 448 మార్కులు సాధించారు.

ప్రథమ స్థానంలో స్ప్రింగ్ డెల్ పబ్లిక్ స్కూల్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంగళంలోని స్ప్రింగ్ డెల్ పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచి విజయ దుందుభి మోగించిందని పాఠశాల అధినేత కెఎస్.వాసు తెలిపారు. 600మార్కులకు గాను టి.లాస్యశ్రీ, పి.రమ్య 590 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరచారన్నారు. 580 మార్కులకు పైగా 10, 550కు పైగా 36మంది, 61 మంది 500 మార్కులకు పైగా మార్కులు సాధించారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కెఆర్. అనురాధ గోపాల్, హెచ్ఎం ప్రమీల కృష్ణన్, ఏవో చంద్రశేఖర్, పిఆర్వో సాంబశివరెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



శ్రీచైతన్య విజయభేరి



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాల్లో తిరుపతి జోన్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని విద్యాసంస్థల ఏ.జీ.ఎమ్.జి. సురేష్ తెలిపారు. సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో చైతన్య విద్యాసంస్థల్లో అత్యధిక మార్కులు 600కి 599 మార్కులు సాధించిన మా విద్యార్థిని వై.అనీషా అని, తిరుపతి జోన్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.సన్షిత రెడ్డి 597, టి.రితిక్ రోషిని, కె.బ్రింద 596, ఎస్.శరణ్య, జి.సాయి మోక్షజ్ఞ, కె.లాస్య 595, పి.సాయిలేఖన,ఎమ్.త్రిశాంక్, పి.ఇందుప్రియ, ఎస్.వెంకట పవన్, జి. చార్వి, జి.స్నేహిత్, కుషల్ వర్వ, హర్షిత, సాహిత్య 594 మార్కులు సాధించారని చెప్పారు.590 పైన మార్కులు 80 మంది.580 పైన మార్కులు 261 మంది, 575 పైన మార్కులు 356 మంది, 550 పైన మార్కులు 753 మంది, 500 పైన మార్కులు 1326 మంది సాధించారని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందించారు.

వికాస్ విద్యార్థుల విజయదుందుభి


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రామ్ నగర్ కాలనీ వికాస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ అబ్బాస్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు వెంకటసాయి 561, జ్యోతిష్ 559, సైదా తబుసం 548, నవ్సియా మహాసేన్ 542, శివశంకర్ 530 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ అబ్బాస్ అభినందించారు.



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

భాష్యం విద్యార్థుల హవా

ప్రజాశక్తి తిరుపతి సిటీ : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో తమ హావా కొనసాగించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జి లక్ష్మణరావు, ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంఆర్‌పల్లిలోని ఆ విద్యాసంస్థల ప్రాంగణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో తమ విద్యార్థులు కె. చరణ్ 590, కె.లాస్యప్రియ 587, కె.యామిని, పి.అఖిల్ 582, దూల్సి, ఓం స్వరూప్ 580 అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. 550కి పైగా 27 మంది, 500 పైగా మార్కులు 71 మంది విద్యార్థులు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. అందుకు సహకరించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రభుత్వ బడుల్లో మెరిసిన విద్యా కుసుమాలు









ప్రజాశక్తి పుంగనూరు: ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రైవేటుకు దిటుగా మార్కులను సాధించారు. పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కాగా ప్రభుత్వ బడిలో విద్యలభ్యసించిన విద్యార్థులు సంచలనాలు సృష్టించారని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రాణి తెలిపారు. పాఠశాలలో 600 మార్కులకు గాను ఎస్.రెడ్డి ప్రసన్న 589 మార్కులు సాధించి అర్బన్, రూరల్ ప్రభుత్వ పాఠశాలలకు అన్నింటికన్నా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే సంజాన్ 578, సాయి సుప్రియ 575, వైష్ణవి 574, నూరాని 566 మార్కులు సాధించారని చెప్పారు. ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రైవేటు బడులతో పోటీలు పడి అత్యుత్తమ మార్కులను సాధించినట్లు చెప్పారు.

కలెక్టర్ గారు మాకు అన్నం పెట్టండి

ప్రసూతి హాస్పిటల్ స్వీపర్స్ ఆందోళన



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: కలెక్టర్ గారు మాకు అన్నం పెట్టండి అంటూ ప్రసూతి హాస్పిటల్ స్వీపర్స్ డిమాండ్ చేస్తూ బుధవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు. రాయలసీమకే తలమానికమైన ప్రసూతి హాస్పిటల్ పనిచేస్తున్న స్వీపర్స్‌కి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఏ వన్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయడంతో రెండు రోజులుగా స్వీపర్స్ నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుంది. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ఏఐటియుసి నాయకులు స్వీపర్స్‌కు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ మాట్లాడుతూ పురిటి నొప్పులతో బాధపడుతున్న తల్లులకు తల్లుల్లాగా సేవ చేస్తూ 24 గంటలు హాస్పటల్ క్లీన్ చేస్తూ తల్లులను బిడ్డలను కాపాడుతున్న స్వీపర్స్‌కు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఏ వన్ కాంట్రాక్టర్ మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రెండు సంవత్సరాలుగా ఏ వన్ కాంట్రాక్టర్‌పై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తున్న, ఆ సమస్యను బ్లాక్లిస్టులో పెట్టారా తప్ప, వారిపై చర్యలు తీసుకోలేదని వాపోయారు. హాస్పటల్ సూపరెంటెంట్, ఆర్ఎమ్ఓకి అనేకసార్లు విన్నవించిన వారు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు తప్ప తమ సమస్యల పరిష్కారం చేయడంలో విఫలమవుతున్నారని అన్నారు. మేము ఆందోళన కార్యక్రమం చేస్తే పేద తల్లులకు సేవ చేసేవారు ఉండరు వెంటనే స్పందించి మా జీతాలు తమకు ఇప్పించి మాకు న్యాయం చేసి మా కుటుంబాలను కాపాడాలని కోరుతున్నాం. లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తిరుపతి అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ ఏఐటీయూసీ నగర్ కార్యదర్శి ఎన్ డి రవి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.మహేంద్ర ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఏఐటిసి నాయకులు రైల్వే బాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. తొట్టంబేడు మండలంలోని ఎంజీఎం ఆసుపత్రి సమీపంలో కేటి రోడ్డుపై నడిచి వెళుతున్న ఓ వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నాయుడుపేటకి చెందిన ముత్యాలయ్య (42) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ముత్యాలయ్య లక్ష్మీపురం నుంచి ట్రాక్టర్లో పొట్టు లోడ్డు తీసుకుని నాయుడుపేటకు వెళుతుండగా ఎంజీఎం ఆసుపత్రి సమీపంలో ఆపి టిఫిన్ చేసేందుకు నడిచి వెళుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణం ఏఎం.పుత్తూరు సమీపంలో మదనపల్లి–నాయుడుపేట జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో రామిరెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రామిరెడ్డిది తొట్టంబేడు మండలంలోని కొత్తకండ్రిగ గ్రామం. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరుతాననగా మృత్యువు కారు రూపంలో వెంటాడింది. ఈ రెండు ఘటనలపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : తిరుపతి నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ పంపిణీ చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండకు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంటల లోపే చూసుకోవాలని, తప్పక బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు.

రేపటి నుంచి తైక్వాండో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్ లోని తైక్వాండో ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచితంగా తైక్వాండో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ పి. గీత ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వైజర్ మరియు సౌత్ కొరియా 2014, 2015 గోల్డ్ మెడలిస్ట్, గ్రాండ్ మాస్టర్ డాక్టర్ గోపి నాయుడు పర్యవేక్షణలో కోచ్ లు భువన, భవిష్య సారధ్యంలో ఈనెల 25 నుంచి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు వివరించారు. ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి 8:00 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 95721 44231, 70135 91635 నెంబర్లను సంప్రదించాలన్నారు.

మాజీ సైనికుల సంక్షేమ కార్యాలయం మార్పు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు, తిరుపతి జిల్లాల మాజీ సైనికుల సంక్షేమ కార్యాలయం గిరింపేట నుండి చిత్తూరు జిల్లా కలెక్టరేట్ జ్యోతిరావు పూలే భవనం మొదటి అంతస్తుకు మార్చినట్లు ఉమ్మడి జిల్లా సైనికుల సంక్షేమ అధికారి కె.వి.రాగవులు తెలిపారు. జ్యోతిరావు పూలే భవన్లో మార్చబడిన కొత్త కార్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించి చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన మాజీ సైనికులు సంప్రదించాలని కోరారు.

చెన్నేరి యానాదుల భూముల్లో గ్రావెల్ తవ్వకాలు

రక్షణ కల్పించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - సత్యవేడు: మండలంలోని చెన్నేరి గ్రామ యానాదుల భూముల్లో గ్రావెల్ తవ్వకాలను ఆపి వారికి రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం బాధితులతో కలిసి తహశీల్దార్‌కు, పోలీసు సబిఇన్స్పెక్టర్‌కు గ్రావెల్ క్వారీ యజమానులపై ఫిర్యాదు చేశారు. చెన్నేరి రెవెన్యూ సర్వే నంబర్ 86, 87ల్లో ప్రభుత్వం యానాదులకు, దళితులకు 2004లో డికెటి పట్టాలు ఇచ్చిందని గుర్తు చేశారు. కడప జిల్లాకు చెందిన సుధాకర్‌రాజు వేరే సర్వే నంబర్లలో అనుమతి తీసుకుని, యానాదులు, దళితుల భూముల్లో అక్రమంగా ప్రవేశించి గ్రావెల్ తోలుతున్నారని, యానాదులు అడ్డుకుంటే దౌర్జన్యం చేస్తున్నారన్నారు. తక్షణమే యానాదల భూముల్లో గ్రావెల్‌ను అక్రమంగా తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రోస్లిన్ చిన్నారి, వెంకటమ్మ, మనోహర్, వెంకటరత్నం, నాగమ్మ, గోవిందమ్మ, అంకమ్మ, రాణమ్మ పాల్గొన్నారు.



భూసార పరీక్షలతో అధిక దిగుబడి: ఏడీఏ

ప్రజాశక్తి-యాదమరి: భూసార మట్టి పరీక్షల ద్వారానే పంటలు అధిక దిగుబడి సాధించవచ్చు అని జిల్లా వనరుల వ్యవసాయ సహాయక సంచాలకులు టీవీ నాగపద్మిని తెలిపారు. బుధవారం మోరదానపల్లి గ్రామంలో రైతులకు సంసిద్ధత మట్టి నమూనాల సేకరణ, లోతు దుక్కులు, నవధాన్యాలు, నేలను సారవంతం చేయటం, కిచెన్ గార్డెన్ గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్ష వలన కలిగే ఉపయోగాలు, మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష ఫలితాలు, ఎరువులు వాడే విధానం, మట్టి నమూనా సేకరణ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తొలకరి వర్షాలు పడినప్పుడు లోతు దుక్కులు దున్నుకోవడం వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం ఖరీఫ్ వేరుశనగ పంట మొదట విత్తనశుద్ధి నుంచి పంట కోత దశ వరకు తెలుసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. చౌడభూములను పంట భూములుగా మార్చుకోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. వ్యవసాయ సహాయకులు అశ్విని మాట్లాడుతూ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, సేంద్రియ, జీవన ఎరువులు వాడకం వాటి ప్రయోజనాల గురించి తెలిపారు. చిత్తూరు ఏడిఏ ఉమా, వ్యవసాయ విస్తరణ అధికారి సిఎస్ మోక్షేశ్వరి, తనూజ్ కుమార్, యాదమరి వ్యవసాయ అధికారి చరిత, పార్వతి, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.



హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ బహకరించిన హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ విగ్రహాన్ని క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్.శ్రీధర్, శివప్రసాద్, విజయ్ కుమార్, దేవరాజులు, హరి, కిరణ్, కార్యదర్శి డిసిఎస్ నాయుడు, మునయ్య, ఉదయ్ కుమార్, ప్రేమ్ నాథ్ ,డిఎస్డివో సయ్యద్, వివిధ క్రీడాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కోచ్ లు పాల్గొన్నారు.



తిరుమల భద్రతా లోపాలపై...

స్పందించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుమలలో భద్రతా లోపాలపై తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి ఫిర్యాదు చేయడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ సెక్రటరీ మత్యుంజయ్ త్రిపాఠి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. ఈ అంశంపై నిశితంగా పరిశీలించి సమాధానం పంపాలని ఆదేశించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమలలో భద్రత చాలా కీలకమని, అలాంటి చోట వరుసగా పునరావతమవుతున్న భద్రతలోపాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఎంపీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు లేఖ రాసిన విషయం విదితమే. ఈ లేఖలో భక్తుల రక్షణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను మెరుగుపర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కాని రెడ్‌బుక్ రాజ్యాంగంపై దృష్టి సారించిన ప్రభుత్వం పాలనపై పట్టు కోల్పోయిందని పేర్కొన్నారు. తిరుమలలో భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమాదంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. ప్రస్తుత టీటీడీ పాలక మండలి భద్రతా చర్యలను సమర్ధవంతంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఈ ఫిర్యాదు పై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుండి వివరణ కోరడం గమనార్హం.

3న కోదండ రామస్వామి ఆలయంలో పుష్పయాగం

ప్రజాశక్తి- తిరుపతిసిటీ: తిరుపతి శ్రీకోదండ రామస్వామివారి ఆలయంలో మే 3వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నారు. మే 2వ తేదీన సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ జరుగనుంది. 3న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) రూ. 1,000లు చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు.

గోవిందరాజస్వామి ఆలయంలో

ఘనంగా శ్రీ భాష్యకార్ల ఉత్సవం

ప్రజాశక్తి- తిరుపతిసిటి

తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో శ్రీభాష్యకార్ల (శ్రీ రామానుజ ఆచార్యులు) ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మే 2వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవం జరగనుంది. ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 8.30 గంటల వరకు భాష్యకార్ల వారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాడ వీధి ఉత్సవం, సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు పెద్దమాడవీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

30 నుంచి శ్రీ భగవద్ రామానుజాచార్యుల

అవతార మహోత్సవాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి: అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏప్రిల్ 30 నుంచి మే 2వ తేదీ వరకు శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరుగనున్నాయి. మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళశాసనాలతో శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమవుతాయి.

సత్తా చాటిన బాపూజీ విద్యార్థులు





ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలం పాపానాయుడుపేట బాపూజీ విద్యాసంస్థలు పది పరీక్ష ఫలితాల్లో 589 మార్కులతో నడవలై ముజాహిత్, రెడ్డివారి ప్రతాపరెడ్డి ప్రథమ స్థానం సాధించారని డైరెక్టర్ వేమూరి అనిల్ కుమార్, వేమూరి శేషశ్రీ కోడైరెక్టర్, గుడిసె మధు హెడ్మాస్టర్ తెలిపారు. వేమూరి బాలాజీ నాయుడు మాట్లాడుతూ 45 మంది విద్యార్థులు 500పై మార్కులతో ఘనవిజయం సాధించారన్నారు. హెడ్మాస్టర్ మధు మాట్లాడుతూ 500 పై మార్కులతో ఘన విజయం సాధించారని, 77మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులయ్యారిని తెలిపారు. వైస్ చైర్మన్ వేమూరి ప్రమీల మాట్లాడుతూ అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిభ చాటిన విజేత విద్యార్థులు



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాలకు చెందిన జాహ్నవి 587 సాధించి మండలంలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నదని విజేత పాఠశాల కరస్పాండెంట్లు గజేంద్ర, జయచంద్ర, గంగరాజులు అన్నారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో మండలంలో మొదటి స్థానం సాధించామని ప్రస్తుత విద్యాసంస్థల్లో మండలం రెండో స్థానంలో నిలిచామన్నారు. అనంతరం విద్యార్థి జాహ్నవి సత్కరించారు.

సత్తా చాటిన రూరల్ ఉన్నత పాఠశాలలు

ప్రజాశక్తి- నాయుడుపేట రూరల్: నాయుడుపేట మండలంలోని రూరల్ ప్రాంతంలోని ఏడు ఉన్నత పాఠశాలలో 221 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 114 మంది ఉత్తీర్ణులైనారు. వీరిలో మేనకూరు హైస్కూల్ విద్యార్థి వందన 589 మార్కులు సాధించారు. అలాగే పుదూరు హై స్కూల్ పి.సుమ 579, అన్నమేడు హైస్కూల్ నవీన్ 550 మార్కులు సాధించి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు.

పది పరీక్షల్లో 69.1శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి)

చంద్రగిరి మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 69.1శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు లలిత కుమారి, భాస్కరయ్య తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలలో 431 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 298 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఏ రంగంపేట ఉన్నత పాఠశాలలోని ఏ.సంప్రిత్ 585 మార్కులతో ప్రథమ స్థానం, జి.లహరి 578 మార్కులతో ద్వితీయ స్థానం, చంద్రగిరి లోని శ్రీపద్మావతి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.లోకేశ్వరి 576 మార్కులతో తృతీయ స్థానంలో నిలచినట్లు తెలిపారు. అలాగే తొండవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 56.3, ఐతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 54.2, కొటాల, కొంగరవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించి మొదట స్థానంలో నిలచాయి. నరసింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 73.1శాతం, పనపాకం 96.2, శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల (చంద్రగిరి)71.7 శాతం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల చంద్రగిరి 52.5 శాతం, ఏ రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు, పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ముగిసిన వ్యవసాయ పీజీ విద్యార్థుల జాతీయ సదస్సు



ప్రజాశక్తి- క్యాంపస్: వివిధ సంస్థల మధ్య సమన్వయంతో వ్యవసాయ రంగంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిశోధనల ద్వారా పరిష్కార మార్గాలు కనుగొనవచ్చని శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జె.వి.రమణ పేర్కొన్నారు. రెండు రోజులపాటు జరిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అగ్రిటెక్ నెక్సస్ బ్రిడ్జింగ్ సైన్స్ సస్టైనబులిటీ అండ్ ఫుడ్ సెక్యూరిటీ అనే ఈ అంశం ప్రస్తుత వ్యవసాయ రంగ సమస్యలకు దీటైన పరిశోధనల ద్వారా పరిష్కార మార్గాలను కనుగొనడానికి విద్యార్థులకు అవకాశాలను ఏర్పరుస్తుందని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి జాతీయ సమావేశాల్లో పాల్గొనడం ద్వారా వివిధ రాష్ట్రాల విద్యార్థుల మధ్య పరిశోధన అంశాలపై చర్చ సమాచారం మార్పిడి విజ్ఞాన పరమైన చర్చలకు దారి తీస్తుందని, ఇది దేశ వ్యవసాయ రంగ, ఆహారభద్రతకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ వర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డీన్ డాక్టర్ ఏవీ.రమణ, కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఎంవి.రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డి.సుబ్రహ్మణ్యం, పరిశోధన స్థానం సహపరిశోధన సంచాలకులు డాక్టర్ వి.సుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సహజ వాయువు పైప్‌లైన్ భద్రతా ఉల్లంఘన

కారకులపై చట్టపరమైన రీతిలో కఠినమైన చర్యలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తిరుపతి రూరల్ అవిలాల గ్రామంలోని టెలిఫోన్ కాలనీలో థింక్ గ్యాస్ (గతంలో ఏజిఅండ్‌పి ప్రథమ్ అని పిలిచేవారు) వేసిన సహజ వాయువు పైప్‌లైన్ ఇటీవల తృతీయ పక్షం నీటి పైప్‌లైన్ కనెక్టివిటీ కోసం చేసిన తవ్వకం పనుల సమయంలో జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా దెబ్బతింది. ఈ సంఘటన కంపెనీకి ముందస్తు సమాచారం లేకుండానే జరిగింది, దీనితో థింక్ గ్యాస్ ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. ప్రస్తుత ఐపీసీ సెక్షన్లు 285, 336 ప్రకారం ఈ తరహా అనధికార నష్టం 3సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.25 కోట్ల వరకు జరిమానా విధించదగిన నేరమని ఆ సంస్థ పిఆర్ఓ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 63ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ భూగర్భ సహజ వాయువు పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను తిరుపతి జిల్లాలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్‌వర్క్‌కు, అధికారిక సంస్థ అయిన థింక్ గ్యాస్ వేసింది. దెబ్బతిన్న పైప్‌లైన్‌ను కంపెనీ వెంటనే పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించేలా చూసుకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనిని ప్రారంభించాలని ప్రణాళిక చేసుకుంటే వారు 'డయల్ బిఫోర్ యు డిగ్' కాంటాక్ట్ నంబర్ ద్వారా నగర మున్సిపల్ అధికారులకు, నగర గ్యాస్ పంపిణీ సంస్థకు తెలియజేయాలి. థింక్ గ్యాస్ కోసం టోల్-ఫ్రీ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999 తెలియజేయాలని సూచించారు. గృహ వినియోగం కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్జీ), రవాణా వినియోగదారులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్జీ) సరఫరా చేయడానికి కంపెనీ తిరుపతిలో పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. రూట్ మార్కర్లు, హెచ్చరిక సంకేతాలు, అత్యవసర సమాచార బోర్డు స్పష్టమైన దృశ్యమానత ఉన్నప్పటికీ, తవ్వకం పనిని పర్యవేక్షించే కాంట్రాక్టర్ తవ్వకం ప్రారంభించే ముందు థింక్ గ్యాస్‌కు తెలియజేయడంలో లేదా ఏదైనా సంఘటన తర్వాత నివేదికను అందించడంలో నిర్లక్ష్యం వహించాడు. జెసిబి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన తప్పిదనానికి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి- పెళ్ళకూరు: మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల నుంచి 189 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 135 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో నిఖిల శ్రీ 575 మండలం టాపర్‌గా నిలువగా తాల్వాయి పాడు హైస్కూల్ హిందూ ప్రియ 560 మండల రెండవ స్థానం, శిరసనం బేడు హైస్కూల్ విద్యార్థి సునీత 559 మార్కులతో పాలచూరు హైస్కూల్ నుంచి మండల మూడవ స్థానం సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ శంకరయ్య అభినందించారు.







ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకులాల విద్యార్థులు

ప్రజాశక్తి -దొరవారిసత్రం





మండల పరిధిలోని బిసి గురుకులం (బాలురు) కస్తూర్బా గాంధీ విద్యాలయం (బాలికలు) ఏపీ మోడల్ స్కూల్ (మావిళ్ళపాడు)లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బిసి గురుకుల పాఠశాలలో 77మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 93.5 శాతంలో నిలిచారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలోని బాలికలు 34 మంది పాస్ అయ్యారు. అదేవిధంగా మావిళ్ళపాడులోని మోడల్ పాఠశాలలో 51 మందికి 38 మంది ఉత్తీర్ణులై 75 శాతంలో నిలిచారు. కానీ మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గుముఖం పట్టింది. శ్రీధనమలి హైస్కూల్లో నిర్విఘ్న 560 మార్కులు సాధించింది. తల్లంపాడు, ఏకొల్లు, పూలతోట, కల్లూరు హైస్కూల్ విద్యార్థులు స్వల్ప సంఖ్యలోనే ఉత్తీర్ణత సాధించారు. ఉచ్చూరు 71శాతం ఫలితాలు సాధించుకోగలిగారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం



ప్రజాశక్తి- వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం, అంతర్గత నాణ్యతా హామీ కణం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయనిన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.సతీష్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. డాక్టర్ పూడి వెంకటేశు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పుస్తకాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.

సంఘాల బలోపేతమే లక్ష్యం

డిసిసిబి సిఈవో శంకర్ బాబు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: సహకార సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నామని డిసిసిబి సీఈఓ శంకర్ బాబు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సహకార సంఘాలలో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. గంగాధర నెల్లూరు పిఎసిఎస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో శంకర్ బాబు మాట్లాడుతూ భూములు కలిగిన ప్రతి రైతు సహకార సంఘంలో అన్ని రకాల రుణాలు తీసుకోవడానికి ముందుకు రావాలన్నారు. మండల వ్యవసాయ అధికారిని భవాని మాట్లాడుతూ సహకార సంఘం లో అన్ని రకాల ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచి అందజేస్తున్నామని అన్నారు. మిగిలిన రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీడి నెల్లూరు డిసిసి బ్యాంక్ మేనేజర్ ఎం.మహేష్, సూపర్వైజర్ మాబుని, వీఆర్వో లోకనాథం, సొసైటీ సీఈవో విఎస్.విజయ్ కుమార్‌రెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ మునస్వామి, సిబ్బంది హరిబాబు, పిఎసిఎస్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మాస్టర్ స్కూల్ విద్యార్థుల హవా

ప్రజాశక్తి- సత్యవేడు: పదో తరగతి పరీక్షా ఫలితాలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి లోహిత్ 587 మార్కులతో మండల టాపర్ స్థానం సాధించారు. ద్వితీయ స్థానంలో జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ఉదయకుమార్, మాస్టర్ స్కూల్ విద్యార్థి తేజసాయి వికాస్ 580 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా, తృతీయ స్థానంలో 578 మార్కులతో మాస్టర్ స్కూల్ విద్యార్థిని మిత్రవిందా నిలిచారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల బాలుర, బాలికల, జడ్పీహెచ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం, జ్యోతిరావు పూలే బాలుర గురుకుల మొత్తం 11 పాఠశాలకు గాను 504 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందులో 323 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల 81 మందికి 72 మంది పాసై 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచింది. జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల 86 శాతం ఉత్తీర్ణత సాధించి ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ పుదుకుప్పం, రాజగోపాలపురం ప్రభుత్వ పాఠశాలలు నిలిచాయి.

ఉగ్రవాదుల దాడి హేయం

వెదురుకుప్పం: జమ్ము కాశ్మీర్ పర్యాటకులు ఉగ్రవాదుల దాడి బాధాకరమని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఒక ప్రకటనలో ఉగ్రదాడిలో మరణించిన అమాయక పర్యాటకులకు నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తూ వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పోటుగారి భాస్కర్ డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు జరగకుండా ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.

తిరుపతి సిటీ: కాశ్మీర్ సమీపంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు దాడి చేయడం పిరికిపందల చర్యని చంద్రగిరి నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవరెడ్డి, వైసిపి నేతలు హరికృష్ణారెడ్డి, జయకర్, వెంకటరమణ, కోటి, మన్నూరు శివ, రవి, రాజ, భారతి, అరుణ్, ప్రకాష్, హేమాద్రి, విజయలక్ష్మి, శశి, కుప్పిరెడ్డిగారి ప్రతాప్‌రెడ్డి, గురు స్వామిరెడ్డిలు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకుల మృతి చెందడం హేయమని, నివాళిగా జనసేన పతాకాన్ని ఎన్జీఓ కాలనీలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అవనతం చేశారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నరసింహులు నాయుడు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, సుభాషిణి, బాబ్జి, రాజేష్ ఆచ్చారి, దినేష్ జైన్, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, మునస్వామి, హేమంత్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, శిరీషా, అక్బర్ పాల్గొన్నారు.



శ్రీవిద్య డిగ్రీ కళాశాల సందర్శన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ , పద్మావతి మహిళా యూనివర్సిటీ ఫిజిక్స్, బయోటెక్నాలజీ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇండోనేషియా ప్రొఫెసర్ సైంటిస్ట్ జాక్రాఫాంగ్, థాయిలాండ్ కు చెందిన ప్రొఫెసర్ సైంటిస్ట్ మిత్ర డిజామాల్ కాన్ఫరెన్స్ మూడవరోజు ఎస్.వి యూనివర్సిటీ అనుబంధ కళాశాలల సందర్శనలో భాగంగా బుధవారం పుత్తూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్లు విద్యార్థులని ఉద్దేశించి కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఉమా మహేష్ మాట్లాడుతూ భౌతిక శాస్త్రము, సైన్స్ అండ్ టెక్నాలజీ నూతన ఆవిష్కరణలు, అప్లికేషన్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలోని వివిధ కోర్సుల పనితీరు వాటి ద్వారా కలిగే ఉద్యోగ కల్పన విషయాలపై చర్చించి కాలేజీ మౌలిక వసతులు, వివిధ డిపార్ట్మెంట్ల పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, ఎంబీఏ, ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిహరన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోమలకు డాక్టరేట్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని డిపార్టుమెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ పి వినయక మూర్తి పర్యవేక్షణలో సోషల్ వర్క్ ఇంట్రవెన్షన్ టూ మిటిగేట్ డొమెస్టిక్ వైలెన్స్ ఏ స్టడీ ఇన్ కర్నూల్ డిస్టిక్ అనే అంశం మీద పరిశోధన పత్రం సమర్పించినందుకు వి కోమలకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఎస్వీయూ పరీక్షల విభాగాధిపతి దామ్లా నాయక్ వెల్లడించారు.

వైసీపీ పార్టీకి భారీ షాక్

వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం(పాకాల): చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. బుధవారం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి వైసీపీని వీడి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. చెన్నకేశవరెడ్డి తో పాటు తన అనుచరులు కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యే పులివర్తి నాన్ని చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపిలో చేరామని ఆయన తెలిపారు. వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డికి టిడిపి కండువా కప్పి ఆ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గత



టిడిపిలో చేరుతున్న చెన్నకేశవరెడ్డి, అనుచరులు

వైసీపీ పాలనలో అరాచకాలు చూశానని నేటి కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమా న్ని చూస్తున్నా నని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తనపై ప్రేమతో పార్టీలోకి వచ్చినందుకు చెన్నకేశవరెడ్డికి ఆయన అనుచర గణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగా పద్మజా రెడ్డి, నంగా బాబు రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.

మోడల్ స్కూలు సత్తా

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: పదో తరగతి పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ నందు 99 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ బి టి, శ్రీదేవి తెలిపారు. పదో తరగతిలో మొత్తం 76 మందికి 75 మంది ఉత్తీర్ణత సాధించగా ప్రథమ స్థానం టీ జ్ఞానేశ్వర్ 587 మార్కులు, ద్వితీయ స్థానంలో ఎం ఉదయశ్రీ 582,తృతీయ స్థానంలో ఎం రోషణ 574 మార్కులు



ఉత్తీర్ణత సాధించారు. 500 మార్కులు పైగా 14 మంది,62 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

వీధులు కంపు..కంపు..!

ప్రజాశక్తి- బాలాయపల్లి: సైడ్ కాలువలో నుండి నీరు పోక వీధుల్లో నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. పగలంతా ఈగలు రాత్రి అయితే దోమలు, రాత్రి కరెంటు పోతే చాలు ఇంటి నిండా దోమలు పిల్లలు ఏడుపులు.. పిల్లలు ఆడుకుంటూ పోయి ఆ మురికిలో... పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొందరు పిల్లలు విష జ్వరాలతో బాధపడుతున్నారు. ఆ మురుగులో ఉన్న కరెంటు స్తంభాలు కూడా పడిపోయే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు భయపడుతున్నారు. ప్రభుత్వానికి తెలిపినా ఫలితం లేదంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మురికి వాతావరణం నుండి దోమల నుండి తమను, తమ పిల్లలను కాపాడాలని కోరుతున్నారు.

పదిలో 70 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- పలమనేరు: మండలంలో మొత్తం 1236 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 866 మంది పదో తరగతిలో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. పలమనేరు మండలంలో మొత్తం 10 ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల గర్ల్స్ హై స్కూల్ నుండి వి .భావన 600 మార్కులకు 588 మార్కులతో మొదటి స్థానం, ద్వితీయ స్థానంలో అదే పాఠశాల నుండి కే .ప్రవళిక అను విద్యార్థి 585 మార్కులు సాధించారు. కొల మాసన పల్లి ఉన్నత పాఠశాల నుండి పి చిత్ర 573 మార్కులతో త్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించింది.



మండలంలో మొత్తం 500 పైగా మార్కులు వచ్చిన వారు 41 విద్యార్థి విద్యార్థులు ఉన్నారు. మండలంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థి లందరినీ వారి తల్లి దండ్రులను, ప్రధాన ఉపాధ్యాయులను సబ్జెక్ట్ టీచర్స్‌ను మండల విద్యాశాఖ అధికారులు పి లీలారాణి, సి.బాల సుందరం అభినందించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గ్రామంలో కరెంటు సమస్యను స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక నాయకుల ద్వారా విద్యుత్ సమస్యను ఆరా తీసి వెనువెంటనే విద్యుత్ సమస్యలపై స్పందిస్తూ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఆ గ్రామంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ను విద్యుత్ అధికారులు సకాలంలో ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చొరవతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో దాసరి జీవన్ కుమార్ డిఎన్ మురుగేష్ సత్తరాజ్ నాగరాజ్ పాల్ రాజ్ కన్నయ్య స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ విద్యార్థులకు న్యాయం చేయాలి

ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్

ప్రజాశక్తి -కుప్పం రూరల్ : బ్రాహ్మణ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసూర్ శ్రీనివాస మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో బీదర్, షిమోగా తదితర పట్టణాలలో జరిగిన సెట్ పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షకు హాజరు అయిన బ్రాహ్మణ విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ గాయత్రి మాత స్వరూపం అయిన యగ్నోపవీతం లను కత్తిరించి డస్ట్ బిన్ లలో వేయడం అత్యంత దారుణం అన్నారు. హిందూ సనాతన ధర్మం ప్రతినిధులు అయిన బ్రాహ్మణ విద్యార్థుల పట్ల, అనైతిక విధంగా హిందూ మత వ్యతిరేక ధోరణితో బ్రాహ్మణ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాకుండ చేసే కుట్రగా కనిపిస్తోందన్నారు. కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించి, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

అరుదైన మూలకాలపై కొత్త పరిశోధనలకు ఆస్కారం

ప్రజాశక్తి - క్యాంపస్ : అరుదైన మూలకాలపై నూతన సరికొత్త పరిశోధనలకు మన దేశంలో అవకాశం పెరిగిందని కొచ్చిన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం. జునాయిడ్ బుషిరీ పేర్కొన్నారు. ఎస్వీయూ ఫిజిక్స్ - పద్మావతి వర్సిటీ బయోటెక్నాలజీ విభాగాలు సంయుక్తంగా సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్స్ అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సభ బుధవారం ఎస్వీయూ సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కొచ్చిన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జునాయిడ్ బుషిరి మాట్లాడుతూ.. అరుదైన మూలకాలు ఏ ప్రాంతంలో ఏ మేరకు లభిస్తున్నాయో తొలుత గుర్తించాలన్నారు. ప్రాసెసింగ్ చేసే పద్ధతులను మెరుగుపరుచుకోవాలన్నారు. మనిషితో పాటు ఇతర జీవులకు పర్యావరణానికి హాని చేయని రీతిలో ప్రాసెసింగ్ జరగాలని సూచించారు. ఏ మూలకం ఎలాంటి మానవ సమాజ అభివృద్ధికి ఉపయోగపడుతుందో శాస్త్రవేత్తలు గుర్తించవలసి ఉందని చెప్పారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అరుదైన



మూలకాలను మానవాభివృద్ధి కోసం ఉపయోగించుకునే పద్ధతులపై పరిశోధనలు సాగాలని కోరారు. నిర్వాహకులు ప్రొఫెసర్ దేవప్రసాద రాజు, ప్రొఫెసర్ జాన్ సుష్మాను అభినందించారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ విజయ భాస్కరరావు, ఎస్వీయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కెటి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లిలో 33 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -బాలాయపల్లి: జయంపు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 33 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణులయ్యారు. పోలేపల్లి సంజన 468 మార్కులతో స్కూలుకు ఫస్ట్ ర్యాంకు సాధించింది. 55 పర్సంటేజ్ తో ఉత్తీర్ణులయ్యారని స్కూల్ హెడ్ మాస్టర్ రమణయ్య తెలిపారు.

కుంకీ ఏనుగుల ప్రాజెక్టు పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు రూరల్ మండలంలో ముసలిమడుగు ప్రాంతంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత శరవేగంతో జరుగుతున్న కుంకీ ఏనుగుల ప్రాజెక్టును బుధవారం మధ్యాహ్నం పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు సందర్శించారు. ప్రాజెక్టు పనులను పరిశీలించి త్వరగా కుంకి ఏనుగుల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సూచనలు, సలహాలను సంబంధిత అధికారులకు తెలిపారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు: ఎంపీడీవో

ప్రజాశక్తి -శాంతిపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పింఛన్ల పంపిణీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 185 మంది సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు, వెలుగు సిబ్బంది పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారన్నారు. ఇటీవల పింఛన్ల పంపిణీలో కొంతమంది అవినీతికి పాల్పడుతున్నట్లు తమకు ఫిర్యాదులు అన్యాయం అన్నారు. దీనిపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఏదైనా అవకతవకలు జరుగుతుంటే లబ్ధిదారులు నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయుచున్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వారికి చిత్తూరు కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిటి ఎస్ కౌన్సిలర్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆసుపత్రికి వచ్చిన గర్భవతులు, బాలింతలతో సమావేశం ఏర్పాటు చేశాంరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి వేడి ఎక్కువవుతోందని దీనికి ఉదయం 11 గంటల లోపల సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయట ప్రదేశాల్లో తిరగాలని ఎండవేడికి పనిచేస్తున్న శ్రమజీవులు తగిన రక్షణ ఏర్పాటు చేసుకోవాలని ఎండవేడికి తట్టుకోలేక స్పృహ తప్పి పడిపోయిన వారిని తేమ బట్టతో శరీరం మొత్తం తుడవాలని వారికి గాలి అందే విధంగా చూడాలన్నారు. తర్వాత చల్లని పానీయాలు తాగించి కుదుటపడిన తర్వాత నీడ పట్టణ ఉంచాలని అత్యవసరమైతే సమీపంలోని ఆసుపత్రిలో చేర్చాలన్నారు వేసవి జాగ్రత్తలు పాటించకపోతే వడదెబ్బ ప్రమాదం ఎక్కువ అవుతుందని హెచ్చరించారు. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బ నుండి రక్షించుకోవాలన్నారు.

గడ్డివామి దగ్ధం

రూ.67 వేల ఆస్తి నష్టం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని గడ్డురు పంచాయతీ పరిధిలో ఉన్న జయప్ప ఆవుల మేపి జీవనం సాగిస్తున్నాడు. ఇతను తన ఆవుల కోసమని పండించిన వారి గడ్డికి న తోడుగా ఏడు రోడ్లు గడ్డివాము కొని నిలువ చేశాడు. కానీ దురదృష్టవశాత్తు గుర్తుతెలియని దండగలు బుధవారం నిప్పంటించారు దీనివల్ల జయప్పకు 67 వేల రూపాయలు ఆస్తి నష్టం అయిందని స్థానికులు తెలిపారు ఇతనిని ప్రభుత్వ వారు ఈ సంఘటనను గుర్తించి తగిన నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించాలని కోరారు.

మాతృభాష వస్తే ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు..

ప్రజాశక్తి- శాంతిపురం :కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ శెట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల బుధవారం సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య చేపట్టిన “మాతృభాషవస్తే మరెన్ని భాషలైనా నేర్వవచ్చు” అన్న ప్రాజెక్టును పరిశీలించారు.ఈ రోజుల్లో మాత్రుభాషలోనే ఎక్కువమంది విద్యార్థులు విఫలం చెందుతున్నారని అలాంటిది కేవలం మాతృభాషలోని 26 సరళ పదాల ఆధారంగా “కన్నడ, తమిళం మరియు మళయాళ భాషలలో” విద్యార్థులు చదవడం రాయడం ఆనందదా యకంగా ఉందని, బోదించడానికి అనువైన సమయం లేకపోయినప్పటికి, బోధించడాని పుస్తకాలు లేకపోయినా కేవలం మాతృభాషా అధారంగా విద్యార్థులు సొంత ఆసక్తితో నేర్చుకొనేలా ప్రోత్సహించడం బాగుందని మెచ్చుకొన్నారు. ప్రాజక్టు రూపకర్త తీగల వెంకటయ్య ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాటశాల విద్యా కమిటీ చైర్మన్ గంగులప్ప పాల్గొన్నారు.

డ్వాక్రా నిధులు స్వాహా

సభ్యుల్లో గందరగోళం

బయట పడినవి కొన్నే...

బయటపడనివి ఎన్నో..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

మహిళలు స్వసక్తితో ఆర్థికంగా కుటుంబంలో కీలకం కావాలని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేస్తూ మహిళాభివద్ధికి ప్రభుత్వాలు కషి చేస్తుంటాయి. కానీ కొందరి దుర్బుద్ధి వలన డ్వాక్రా సంఘాలలో నిధుల గోల్మాల్ నిత్య కత్యమవుతున్నాయి. ఆర్థిక భరోసాను కల్పించే డ్వాక్రా సంఘాలలో ఇటువంటి నిధుల స్వాహాలతో సంఘాల సభ్యులలో ఒకింత కలవరపాటును కలుగజేస్తున్నాయి. తిరుపతి జిల్లాలో వివిధ మండలాలలో కోట్ల రూపాయల డ్వాక్రా సంఘాల నిధులు సిబ్బంది చేతివాటం, సంఘమిత్రల చేయూతతో దారి మళ్ళుతున్నాయి. డ్వాక్రా సంఘాలలో నిధుల స్వాహా అనేది రివాజుగా మారిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల స్వాహాకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక వ్యూహరచన చేస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా డ్వాక్రా సంఘాలలో ఉన్న సభ్యులకు వారి నిధులను వారే రక్షితగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇప్పటివరకు.....తిరుపతి జిల్లాలో తొట్టంబేడు మండలం, చియ్యవరం గ్రామంలో రెండు గ్రామ సంఘాలలో రూ. 2.16 కోట్లు అవినీతి జరిగి రూ.55 లక్షలను రికవరీ చేసి, అక్కడి సీసీ రేవతిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై అక్కడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఏర్పేడు మండలంలో రూ.26.70 లక్షలు దుర్వినియోగం అయినట్లు అధికారుల విచారణలో తేలింది. దీనిపై విచారణ నివేదిక ఆధారంగా సంబంధిత ఏపిఎం, సీసీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

అలానే వరదయ్యపాలెంలో రూ.83 లక్షలు స్వాహా కాగా అందులో రూ.14 లక్షల రూపాయలను రికవరీ చేశారు. డక్కిలి మండలంలో రూ.1.46 కోట్ల రూపాయలు స్వాహా అయినట్లు అధికారులు గుర్తించి రూ.44 లక్షల రూపాయలను రికవరీ చేశారు.

ఎవరి సొత్తును వారే భద్రపరుచుకోవాలి....



మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. పారదర్శకతగా బ్యాంక్ లింకేజీ రుణాలను సభ్యులు అందరూ సమపాలనగా పంచుకొని వారి ఆర్థిక అవసరాలకు వినియోగించుకొని తిరిగి బ్యాంకులకు చెల్లించాలి. కానీ కొందరు నిధుల స్వాహాతో కొంత ఇబ్బంది వాతావరణం అయితే ఉంది. దీనిపై సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం. వారి డబ్బులు వారే సంరక్షించుకోవాలి. నిధుల స్వాహా సంఘటనలపై కేసులు నమోదు చేశాము. కొన్ని ఘటనలపై విచారణలు కొనసాగుతున్నాయి.

- శోభన్ బాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్డిఏ, తిరుపతి జిల్లా.



'గుప్తా' ఆక్సిజన్ పరిశ్రమకు భూమిపూజ

శ్రీసిటీని సందర్శించిన మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

శ్రీసిటీలో ఎంఎస్ఎంఇ కేటగిరీకి చెందిన నూతన పరిశ్రమ గుప్తా ఆక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎండి సన్నారెడ్డితో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీసిటీలో తయారయ్యే విస్తృత శ్రేణి ఉత్పత్తుల ప్రదర్శనను మంత్రి తిలకించారు. గుప్తా ఆక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి అండ్ సిఇఒ ఆనంద్ గుప్తా వారికి స్వాగతం పలికారు. రూ.40 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ పరిశ్రమ 2025, అక్టోబర్ నాటికి ఉత్పత్తులను ప్రారంభించనుంది. 'డ్యూగ్యాస్' పేరిట పారిశ్రామిక గ్యాస్ ను ఇది తయారు చేస్తుంది, ఏసీ, ఆటోమోటివ్ రంగాలకు గ్యాస్ సరఫరా చేస్తుంది. ప్రస్తుతం దీని కస్టమర్ల జాబితాలో గోద్రెజ్, బ్లూస్టార్, వర్ల్‌పూల్ , ఇండియన్ రైల్వేలు ఉన్నాయి. ఎమ్మెస్ ఎం ఇ కార్పొరేషన్ సీఈఓ విశ్వ మనోహరన్, సత్యవేడు ఎమ్మెల్యే కె.ఆదిమూలం, ప్రిన్సిపల్ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ ఎం.శ్రీనివాస శంకర ప్రసాద్, గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ రాంనాథ్ వెలమాటి పాల్గొన్నారు.

ట్యాంకుల సుందరీకరణ పూర్తిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలోని పలు ట్యాంకులు(కుంటలు) సుందరీకరణ పనులను ప్రాధాన్యతగా తీసికొని యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు తిరుపతి నగరం లోని వివిధ ట్యాంకర్ల సుందరీకరణ పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ , డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. కొరమేను గుంట చెరువుకు సంబంధించిన వాకింగ్ ట్రాకర్స్, ప్లాంటేషన్ సంబంధించిన అభివద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు.





వేరుశనగను జేసీబీలతో తవ్వేస్తున్నారని సబ్‌కలెక్టర్‌కు రైతుసంఘం నాయకుల వినతి

కొత్తపట్నం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

కొత్తపట్నం రైతులకు 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. గూడూరు నియోజకవర్గం కోట మండలం కొత్తపట్నం సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన పేదలు క్రిస్ సిటీ పేరుతో సాగు చేసుకుంటున్న 90 ఎకరాల వేరుశనగ పంటను జేసీబీలతో ధ్వంసం చేశారు. ఇరవై రోజుల్లో పంట చేతికి వస్తుందని, అప్పటివరకూ ఆగాలని రైతులు మొరపెట్టుకున్నా కనికరించలేదు. పేదల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వాలు పెద్దల పక్షాన చేరి, పంటను ధ్వంసం చేయడం ఏంటని సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు రైతుసంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. సబ్‌కలెక్టర్ స్పందిస్తూ నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. తాను ఆ ఏరియాకు వెళ్లి పంటను స్వయంగా పరిశీలించానని, రోడ్డుకు అవసరమైన భూముల్లో ఉండే పంటను మాత్రమే తొలగించడం జరుగుతుందన్నారు. రైతులకు ఎటువంటి పరిస్థితుల్లో అన్యాయం జరగదన్నారు. డికెటి పట్టాదారులకూ చట్ట ప్రకారం చెల్లించాలని రైతుసంఘం నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, పుట్టా శంకరయ్య, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

రోడ్డుకు అవసరమైన భూమి స్వాధీనం నష్టపోయిన వారికి ఇస్తామని సబ్‌కలెక్టర్ హామీ

ఎస్పీఎఫ్ ఉద్యోగి అనుచిత ప్రవర్తన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఓ ఒప్పంద ఉద్యోగి పట్ల ఎస్పీఎఫ్ ఉద్యోగి ఒకరు అనుచితంగా ప్రవర్తించిన ఘటన మంగళవారం రాత్రి స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి పోతే..స్వామివారి గర్భాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న రవి అనే తాత్కాలిక ఉద్యోగి మంగళవారం రాత్రి విధులు నిర్వహించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా ప్రధాన ద్వారం కంచు గడపల వద్ద ఒక ఎస్పిఎఫ్ కానిస్టేబుల్ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. తనకు సంబంధం లేకపోయినా ఆ ఉద్యోగి బట్టలు ఊడదీసి పరీక్షించాడు. ఆ ఉద్యోగి వద్ద 70 రూపాయలు నగదు ఉండడంతో సరేలే పో అంటూ గదమాయించి పంపేశాడు. ఈ సంఘటనపై తీవ్ర మనస్థాపం చెందిన తాత్కాలిక ఉద్యోగి తన సహచరుల వద్ద కన్నీటి పర్యంతమయ్యాడు. అనుచితంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మండుటెండలో ప్రయాణికుల నిరీక్షణ

ప్రజాశక్తి- కోట

కోట క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికులు బస్సు కోసం మండుటెండలో నిరీక్షిస్తూ కనిపించారు. మంగళవారం 12 గంటలకు కోట క్రాస్ రోడ్డు నుంచి నాయుడుపేట, గూడూరు, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు చెమటలు కార్చుకుంటూ, ఎండ తట్టుకోలేక తలకు చున్నీలు, చీర కొంగు కప్పుకుని కనిపించారు. గతంలో కోట క్రాస్‌రోడ్డు వద్ద బస్సు షెల్టర్ ఉండేది. ఇంతకుమునుపు రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించారు. అయితే అప్పటినుంచి ఇప్పటివరకూ అధికారులు గానీ, స్థానిక నాయకులు గానీ పట్టించుకోలేదు. కోట మండలంలోని ఏ గ్రామానికి వెళ్లాలన్నా ప్రధానమైన కూడలి ఇది. వాకాడు, చిట్టమూరు మండలాల నుండి ఎంతోమంది ప్రయాణికులు కోట క్రాస్ రోడ్డు మీదుగా వస్తూపోతుంటారు. ఉద్యోగులు, విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. కనీసం ఇప్పటికైనా పాలకులు స్పందించి షెల్టర్ ఏర్పాటు చేయాల్సి ఉంది.



సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు..?

ప్రజాప్రతినిధులు ఫుల్.. అధికారులు నిల్..

ప్రజాశక్తి - వరదయ్యపాలెం



'స మ స్య లు పరిష్కరించని సమావేశాలు ఎందుకు?' అంటూ ప్రజాప్రతినిధులు నిలదీశారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం రాక కోసం నిరీక్షించడంతో కొంత ఆలస్యంగా సమావేశాన్ని ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరైనప్పటికీ, అధికారులు నామమాత్రంగా రావడంతో ముచ్చటగా మూడు శాఖల పనితీరుపైనే చర్చ నడిచింది. విద్య, వైద్యం, వ్యవసాయ శాఖలకు సంబంధించిన అధికారులు మాట్లాడారు. కొంతమంది సర్పంచులు తమ ప్రాంతంలో బోర్ల సమస్య ఉందని, జడ్‌పి నిధులు విడుదల చేయాలని ఎంఎల్ఎ దృష్టికి తీసుకురావడంతో సమావేశం కొంతసేపు రసాభాస అయ్యింది. ఎంఎల్ఎ స్పందిస్తూ తమ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ సంబంధించి ఇప్పటికే నిధులు విడుదలయ్యాయని, ప్రతి ఒక్కరూ సొంత ఇంటి కల నిజం చేసుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎంఎల్ఎ వెళ్లిపోయిన వెంటనే ఎంపిడిఒ సమస్యలు వినకుండానే సమావేశాన్ని ముగించేయడంతో కొంతమంది ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు? అంటూ నిలదీశారు. గత కొన్ని నెలలుగా తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో అనేక రెవెన్యూ సమస్యలు నిలిచిపోయాయన్నారు.

ఆలయ మూడో గేటు వద్ద గంజాయి బ్యాచ్ హల్చల్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గంజాయి సేవించిన యువకుల బ్యాచ్ బుధవారం సాయంత్రం శ్రీకాళహస్తీశ్వరాలయ మూడో గేటు వద్ద హల్ చల్ చేసింది. యువకులు గంజాయి మత్తులో తమ వెంట కత్తులు, మారణాయుధాలు పెట్టుకుని తిరుగుతుండడంతో గమనించిన దుకాణదారులు వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో మూడో గేటు వద్ద కాస్తంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే యువకులు స్థానికులతో వాగ్వాదానికి దిగి వారి చేతికి దొరకకుండా ద్విచక్ర వాహనాల్లో పారిపోయారు. పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో ఇప్పటికే అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువైపోతున్న నేపథ్యంలో.. ఆలయ మూడో గేటు వద్ద యువకులు గంజాయి సేవించి మారణాయుధాలతో తిరగడం భద్రతా వైఫల్యాలను ఎత్తి చూపింది.



చైతన్య భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం)

పదో తరగతి పరీక్ష ఫలితాలలో హాథీరాంజీ కాలనీలో ఉన్న చైతన్య భారతి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని పెంచారని కరస్పాండెంట్ కె.జనార్దనరెడ్డి అన్నారు. 587 మార్కులతో ఎన్.హేమలత ప్రథమ స్థానంలో నిలిచిందని, ఎన్.మనోజ్ 582, టి.చందన 579 మార్కులు సాధించారని అన్నారు. 87 శాతం మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేంద్రనాథ్, ఇన్చార్జి కె.వెంకటరమణ ఉపాధ్యాయులు అభినందించారు.

సుధహా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని సుధహా లిటిల్ సిటిజన్స్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చారని కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. 600 మార్కులకు గాను కె. హారిక 576 మార్కులు, ఎం.నితీష్ 571, బి.గురుప్రియతమ్ 555 మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులకు కృషిని, ఉపాధ్యాయ బృందం సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్స్ విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి పద్మావతిపురం, నారాయణపురంలో గల సెయింట్ మార్టిన్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో మంచి పాస్ పర్సంటేజ్‌ను నమోదు చేశారని పాఠశాల కరస్పాండెంట్ మురళీ మోహన్ తెలిపారు. కె. రెహానా 576, జి.లీలాధర్ 575, కె.అర్చన 571 మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని పెంచారన్నారు.

ప్రతిభ చాటిన బిసిఎం విద్యార్థులు

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం)



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంగళం బాలచంద్ర మెమోరియల్ హైస్కూల్ (బిసిఎం) పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల వ్యవస్థాపకులు కృష్ణమూర్తి నాయుడు, కరస్పాండెంట్ ప్రియా తెలిపారు. 600 మార్కులకు గాను 579 మార్కులతో బి.యమున ఉత్తమ ప్రతిభ చాటారన్నారు. 500 మార్కులు పైన 19మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థుల్లో మరింత కృషి, పట్టుదల అలవర్చుకొని పోటీ ప్రపంచంలో మంచి విజయాన్ని సాధించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ బాలమురళి, ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన పిల్లలను అభినందించారు.

గౌతమ్ విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: పదోవ తరగతి పరీక్ష ఫలితాలలో న్యూబాలాజీ కాలనీలోని గౌతమ్ విద్యాసంస్థలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని డైరెక్టర్ డాక్టర్ యాళ్ల శ్రీనివాస్ తెలిపారు. వై. దేదీప్యా 593, ఎం. భావన 592, ఎం. కిమ్య శ్రీ 591, వి. చతుర్య 591, కె. మోక్షిత -591 మార్కులతో పాటు వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యారని తెలిపారు. 49 మంది విద్యార్థులు 500లకు పైగా,36 మంది 550 కి పైగా,9 మంది 580 కి పైగా,5 మంది 590 పైగా మార్కులు సాధించారని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు.



పండ్ల పరిశ్రమలను ఆదుకోవాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్



తిరుపతిలో బుధవారం నిర్వహించిన ఎంఎస్‌ఎంఈ రివ్యూ సమావేశంలో చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమల దీర్ఘకాలిక సమస్యలు, పరిష్కార మార్గాల గురించి చర్చించడం చర్చించినట్లు జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య నాయకులు కట్టమంచి బాబి తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కి వినతి పత్రం అందించామని తెలిపారు. చిత్తూరు జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులు కట్టమంచి బాబి, శివకుమార్, తలపలపల్లి బాబు, తరుణ్, ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు పాల్గొన్నారు.

వాణి విద్యాశ్రమ విద్యార్థుల ప్రభంజనం






ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని వాణి విద్యాశ్రమ పాఠశాల విద్యార్థిని జీ.స్పందన 595 మార్కులతో పలమనేరు మండలంలోని టాపర్‌గా నిలిచి వాణి విద్యాశ్రమ్‌కు కీర్తి గడించారని, పాఠశాల యాజమాన్యం తెలిపింది. తన విజయానికి కారకులైన పాఠశాల యాజమాన్యంకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు స్పందన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే 593 మార్కులతో జీవన్‌జ యువర్న ద్వితీయ స్థానంలోనూ, కే ప్రణతి 590 మార్కులతో తృతీయ స్థానంలోనూ నిలిచారు.

రవీంద్ర భారతి విద్యార్థుల విజయకేతనం


ప్రజాశక్తి- తిరుపతి టౌన్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తిరుపతి కొర్లగుంట మారుతి నగర్‌లో ఉన్న రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని ఎం.దీక్షిత 582 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. పి.సకిత 568మార్కులతో రెండో స్థానం నిలిచింది. మొత్తం 100శాతం పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. కరస్పాండెంట్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రవీంద్ర భారతి హైస్కూల్‌లో పది పబ్లిక్ పరీక్షల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన ఏకైక సంస్థ అని అన్నారు. గత 35 సంవత్సరాలుగా పది ఫలితాలలో విజయ దుందుభి మోగిస్తూ, విద్యారంగంలో విశేష అనుభవం కలిగిన ఉపాధ్యాయుల సారథ్యంలో ఉన్నత ప్రమాణాలకు కృషి చేస్తున్న ఏకైక సంస్థ రవీంద్ర భారతి హైస్కూల్ అన్నారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం సత్కరించింది.



ఆయిల్ పామ్ సాగుతో ఆదాయం మెండు: కలెక్టర్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఆదాయం మెండుగా ఉంటుందని, ఆర్ఎస్‌కెల ద్వారా ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంపుపై జిల్లా కలెక్టర్ వ్యవసాయ మరియు ఉద్యానశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చెరకు పంట ప్రధాన పంటగా ఉన్నదని, చెరకు పంటకు బదులుగా మార్కెట్‌లో వంట నూనెల డిమాండ్ ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఆయిల్ పామ్ మొక్కల పెంపకంతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. పంట నష్టం చాలా తక్కువ శాతం ఉంటుందన్నారు. జిల్లాలో కార్వేటినగరం, జి.డి. నెల్లూరు, నింద్ర, నగరి, విజయపురం, ఎస్. ఆర్ పురం మండలాలలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయన్నారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, అమ్మా పామ్ ప్లాంటేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ల ద్వారా ఆయిల్ పామ్ పంట సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడమైనదని అన్నారు. చెరకు, మామిడి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా మండలాలలో ఆర్ఎస్‌కె సిబ్బంది వ్యవసాయ, హార్టీ కల్చర్ అసిస్టెంట్ల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంట మార్కెటింగ్ విధానంను రైతులకు తెలియజేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సబ్సిడీ కింద అందిస్తున్న ఆయిల్ పామ్ మొక్కలు, డ్రిప్ సౌకర్యం, డీజిల్, ఎలక్ట్రిక్ పంపు సెట్లు, వ్యర్మీ కాంపోస్ట్, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ల వివరాలను రైతులకు వివరించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట క్షేత్రాలలో కోకొ పంటను అంతర పంటగా వేసుకోవచ్చని సూచించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి 900 హెక్టార్లలో పంట సాగుకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, లక్ష్యాలను సాధించేలా వ్యవసాయ, హార్టీ కల్చర్ సిబ్బంది పనిచేయాలన్నారు. తర్వాత శాస్త్రవేత్తల ద్వారా పంట విధానం, మెళకువలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని, నాణ్యమైన మొక్కలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, ఏపీఎంఐపీ బాలసుబ్రమణ్యం,3ఎఫ్, అమ్మ గోద్రెజ్ ఆయిల్ పామ్ ప్రైవేట్‌లిమిటెడ్ ప్రతినిధులు, మురళి కుమార్,హరీష్, మురళీధర్, ఆర్ఎస్‌కె ఇన్చార్జిలు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రతిభా విద్యాలయ ప్రభంజనం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభా విద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని స్కూల్ ప్రిన్సిపాల్ బొమ్మి మిల్టన్ తెలిపారు. స్థానిక భవాని నగర్‌లో ఉన్న స్కూలు వద్ద బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థి ఎం.విష్ణు ప్రియ 581 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిందని, వై.నిహంత్ 577, ఎస్.రెడ్డి గాయత్రీ 576 మార్కులతో స్కూల్ టాపర్లు గా నిలిచారన్నారు.43 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే 100 శాతం ఉత్తీర్ణత సాధించారని, 21 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

24వ స్థానానికి పరిమితం

- పాస్ పర్సంటేజ్ 67.07- బాలికలదే పైచేయి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పది పరీక్ష ఫలితాల్లో చిత్తూరు జిల్లా 24వ స్థానానికి పరిమితమైంది. పాస్ పర్సంటేజ్ 67 శాతం. 2025 విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్షలకు చిత్తూరు జిల్లా విద్యార్థులు 2,07,796 మంది విద్యార్థులు రాశారు. ఇందులో బాలురు 1, 0723, బాలికలు 1,0073 ఉన్నారు. బుధవారం విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో 1,3,946 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో బాలురు 6,573 61 శాతం, బాలికలు 7,373, 73 శాతం ఉత్తీర్ణత సాధించి 10 పరీక్షల్లో బాలికలే అత్యధిక శాతం ఉత్తీర్ణులై బాలుర కంటే అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు వచ్చేనెల మే 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 24వ తేదీ నుండి 30వ తేదీ లోపుగా అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజును చెల్లించవచ్చు.రూ.50ల అపరాధ రుసుంతో మే ఒకటో తేదీ నుండి 18 వ తేదీలోగా పరీక్ష ఫీజును సంబంధిత ప్రధానోపాధ్యాయుల లాగిన్‌లో చెల్లించవచ్చు. రీకౌంటింగ్ కోరుకునే విద్యార్థులు సబ్జెక్టుకు రూ.500ల చొప్పున చెల్లించాలి. రీవెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ.1000లు చెల్లించాల్సి ఉంటుంది. ఈనెల 24వ తేదీ ఉదయం 10 నుండి మే ఒకటవ తేదీ రాత్రి 11 గంటల వరకు ఆన్లైన్లో ఫీజులు చెల్లించి దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర విద్యాశాఖ కల్పించింది.

పుస్తకాలకు సెలవు.. ఆటపాటలకు సై..

నేటి నుంచి బడులకు సెలవు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విద్యార్థులుఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టారు. 24వ తేదీ గురువారం నుండి రాష్ట్ర విద్యాశాఖ పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులు పుస్తకాలకు సెలవిచ్చి ఆటపాటలు, వేసవి సెలవుల్లో సరదాగా విహారయాత్రలు, స్వగ్రామాల్లో బంధుమిత్రులతో సరదాగా గడిపేందుకు ప్లానింగ్ చేసుకుంటున్నారు. గురువారం నుంచి ప్రారంభమవుతున్న జూన్ 11 తేదీ వరకు విద్యాశాఖ పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించింది. జూన్ 12వ తేదీ పాఠశాలలు నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది.

వేసవి సెలవుల్లో జాగ్రత్తలు పాటించాలి

వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి సూచించారు. ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభమవుతున్న వేసవి సెలవుల్లో విద్యార్థులను తల్లిదండ్రులు జాగ్రత్తగా పరిశీలిస్తూ సమీపంలోని బావులు, చెరువులు, నీటి కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం పూట ఎండ వేడిలో బయట ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు.